01 page 18_01 page 18.qxd 17-04-2026 PM 10:20 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
18 ఏప్రిల్ 2026 శనివారం పేజీలు 4

2027 స్వీయ ఓటరు నమోదును విస్తృతంగా ప్రచారం చేయండి

నంద్యాల, ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి :
2027 స్వీయ ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి పిలుపు నిచ్చారు. శుక్రవారము కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు స్వయంగా తనకుటుంబ వివరాలను అర్లైన్‌లో నమోదు చేసి ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. ముందుగా పోర్టల్లఓ నమోదు చేసుకుని మొబైల్ నెంబరుకు వచ్చే ఓపిటి ద్వారా దృవీకరణ పూర్తి చేయాలని సూచించారు.అనంతరము కుటుంబ సభ్యుల వివరాలు నివాస సమాచారము విద్యా స్థాయి ఉపాది వంటి అంశాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒక మొబైల్ మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నమోదు పూర్తి చేసే ముందకు అప్షన్ ద్వారా వివరాలను పరిశీలించి అనంతరముఫైనల్ సడ్‌మిట్ చేయాలని తెలిపారు. నమోదు పూర్తైన వెంటనే 11అంకెల ప్రత్యేక యస్‌ఈఐడి ఉత్పత్తి అవుతుందని భవిషత్తు అవసరా లకోసం దానిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటర్నెపట్ సౌకర్యము లేనివారు లేదా స్వయంగా నమోదు చేయలేని వారికి ప్రభుత్వం నియమించిన ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. జిల్లాలో ప్రతికుటుంబ ఈ అవకాశాన్ని వినియోగించుకుని జగనగణ ప్రక్రియి లో బాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

బసవ జయంతికి.. శంకుస్థాపన.. జరిగేనా..!?

- వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ఎంపీ తుకారాం
- కర్ణాటక బళ్లారి ఎంపీ తుకారాం హామీ నెరవేరేనా..?
- శంకుస్థాపన కోసం ఇరు రాష్ట్రాల ఎదురు చూపులు

హాలహర్వి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త;
హాలహర్వి మండలంలోని వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం కోసం బసవ జయంతికి శంకుస్థాపన చేస్తామని కర్ణాటక రాష్ట్రం బళ్లారి ఎంపీ తుకారాం గత ఏడాది గూళ్యం గ్రామానికి వచ్చి హామీ ఇచ్చారు. ఆ హామీ నెరవేరుతుందా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. వేదావతి నది కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాలకు సరిహద్దులో ఉంది. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు సమన్వయంతో చర్చించుకుని నిధులు మంజూరు చేయాల్సి ఉంది. అయితే గత ఏడాది కర్ణాటక ఎంపీ తుకారాం, కంప్లీ ఎమ్మెల్యే గణేష్, సండురు ఎమ్మెల్యే అన్నపూర్ణ గూళ్యం గ్రామం పర్యటనకు వచ్చి వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన బసవజయంతికి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇక వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందని ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతుందని ఇరు రాష్ట్రాల ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. గతంలో కూడా సీఎంగా ఉన్న కోట్ల విజయభాస్కర్‌రెడ్డి వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే 2005లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న మూలింటి మారెప్ప కూడా వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ వారి హామీలు ఇంతవరకు నెరవేరలేదు. వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం జరిగితే ఇరు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇరు రాష్ట్రాల గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయి. వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం కోసం దాదాపు రూ.150 కోట్లు నిధులు అవసరం ఉంది. ఈ నిధులు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. అయితే కర్ణాటక బళ్లారి ఎంపీ తుకారాం వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. వారు ఇచ్చిన హామీ ఎంతవరకు నెరవేరుతుందో బసవ జయంతికి బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన జరుగుతుందో లేదో వేచి చూడాలి.

రైల్వే ప్రయాణం.. నెరవేరేనా..!?

- అభివృద్ధి రంగంలో ఆత్మకూరు ప్రాంతానికి రైలు మార్గం వచ్చానా..
- రైలు మార్గం ఏర్పడితే శ్రీశైలం ఇతర రాష్ట్రాల భక్తులకు.. ప్రయాణం సుఖాంతం.
- మహానగరాలకు దీటుగా ఆత్మకూరు అభివృద్ధికి బాటలు పడేనా.

బ్రిటిష్ పరిపాలనలో ఎన్నో కట్టడాలు రహదారి మార్గాలు రైలు ప్రయాణాలు వీటితోపాటు విమానం సర్వీసులు ఇలా చెప్పుకుంటూ పోతే మానవుడు ప్రపంచాన్నల చుట్టుముట్టేయడానికి ఎన్నో అభివృద్ధి గ్రామాలు పర్యాటక రంగంగా నిలిచిపోతున్నాయి ఇదే తరహాలో మహానగరాలకు దీటుగా బ్రిటిష్ కాలంలో ఆత్మకూరు ప్రాంతం అభివృద్ధి చెందక నల్లమల్ల అడవులుతో నిండిన ప్రాంతంగా ఉండేది. సరైన రహదారులు రైలు మార్గాలు లేక నల్లమల్ల అటవీ ప్రాంతంలో నివసించే ప్రజలకు సుదూర ప్రాంతాలకు ప్రయాణం కొనసాగించవలసి ఉంటుంది.

ఆత్మకూరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త :
ప్రస్తుతం అభివృద్ధి రంగంలో దూసుకు వెళ్తున్న ఆత్మకూరు ప్రాంతానికి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దుల్లో తీగల బ్రిడ్జి నిర్మాణం పనులు చేపడితే హైదరాబాద్ కలవకుర్తి కొల్లాపురం కృష్ణానది మీదుగా కొత్తపల్లి ఆత్మకూరు వెలుగోడు నంద్యాల వరకు కొత్త రైల్వే మార్గం నిర్మాణం పనులు చేపడితే తిరుపతికి వెళ్లే భక్తాదులకు ప్రయాణికులకు సుదూర ప్రాంత ప్రయాణం రైలు మార్గం నుండి సుఖాంతంగా ప్రయాణాన్ని కొనసాగిస్తారు. కృష్ణానది ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో జాతీయ రహదారి 167 కె అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో రైలు మార్గం ఏర్పడితే ప్రయాణికులకు శివ భక్తులకు ఇక్కడ జంక్షన్ గా రైలు మార్గం ఏర్పడితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు ప్రాంతం ఒకప్పుడు చుట్టూ 70 కిలోమీటర్లు ప్రయాణం కొనసాగాల్సి వచ్చేది. దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఆత్మకూరు 120 కిలోమీటర్ల దూరంలోనే శ్రీశైల పుణ్యక్షేత్రం వెలసిన విషయం అందరికీ తెలిసిందే భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రయాణికులు భక్తాదులు నిత్యం ఆత్మకూరు మీదుగానే వాహనాల ద్వారా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు జాతీయ రహదారుల అభివృద్ధితో ఆత్మకూరు ప్రాంతం కొంత పర్యాటక అభివృద్ధిగా పేరుగాంచుతుంది ఈ నేపథ్యంలోనే మోసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైలు మార్గానికి అవకాశం కల్పిస్తే ప్రయాణికులకు భక్తులకు మట్టు వెళ్లకుండా గుంతకల్లు మీదుగా తిరుపతి వెళ్లాలంటే రైలు మార్గంలో హైదరాబాద్ ప్రాంత ప్రజలకు గంటల తరబడి ప్రయాణాన్ని కొనసాగించవలసి వస్తుంది. కేవలం 167 కె జాతీయ రహదారి పనుల వెంట రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తే దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి వెళ్లే భక్తులకు...

● వివరాలు 2లో

మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

– మంత్రి టీజీ భరత్ గుప్తా ఆధ్వర్యంలో సేవలు

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :
కర్నూలు నియోజకవర్గ ప్రజల కోసం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్తా సౌజన్యంతో, గౌరి గోపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17, 18 తేదీలలో రెండు రోజుల పాటు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాన్ని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. కర్నూలు నగరంలోని గౌరి గోపాల్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో రక్తపరీక్షలు (ఆర్ బి ఎస్), ఈసీజీ (ఈసీజీ), 2 డి ఎకో, టీఎంటీ (టి ఎన్ టి), ఫ్లెబ్రో స్కాన్, కంటి మరియు లివర్ పరీక్షలు వంటి అనేక సేవలను ఉచితంగా అందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు.

మహిళ హత్యకేసులో.. తండ్రి కొడుకులకు రిమాండ్

– సిఐ రాము

రుద్రవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః
మండలంలోని తువ్వపల్లె గ్రామంలో గత నాలుగు నెలల క్రితం జరిగిన మహిళా హత్యకేసులో తండ్రి కొడుకులను కోర్టు రిమాండ్‌కు పంపతన్నట్లు శిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాము శుక్రవారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు 14-12-2025న తువ్వపల్లెకు చెందిన మృతురాలు శెట్టి వరాలు (44) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదుమేరకు రుద్రవరం పోలీస్‌స్టేషన్‌లో అప్పట్లో కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. ఈకేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తులో భాగంగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించగా జీజీహెచ్ నంద్యాల ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ నుంచి వచ్చిన అభిప్రాయం మేరకు మృతురాలు వరాలు హత్యకు గురైందని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. దీంతో ఈకేసును మార్చుచేసి దర్యాప్తు కొనసాగించామన్నారు. దర్యాప్తు సమయంలో మృతురాలు భర్త శెట్టి వెంకటచం ద్రుడు అతని కుమారుడు శెట్టి వెంకటరమణ నేరాన్ని అంగీకరించి రుద్రవరం గ్రామ విఆర్వో విశ్వనాథ్ వద్ద లొంగిపోవడం జరిగిందన్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా కుటుంబ కలహాలు మృతురాలిపై అనుమానం కారణంగా తామే హత్యచేసినట్లు ఇద్దరు ముద్దాయిలు నేరం అంగీరించడం జరిగిందని సిఐ తెలిపారు. నేరం అంగీరించిన ముద్దాయిలను శుక్రవారం పంచాయితీదారుల సమక్షంలో అరెస్టుచేశామని నేరానికి ఉపయోగించిన టవల్‌స్వాధీనం చేసుకొని ఇద్దరు ముద్దాయిలను ఆళ్లగడ్డ జెఎఫ్ సిఎం కోర్టుకు తరలించగా ముద్దాయిలను రిమాండ్‌కు పంపడం జరిగిందని సిఐ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ జయప్ప, ఏఎస్ఐలు బాలన్న, రాంభూపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రివర్స్ టెండరింగ్‌తో సీమకు నష్టం - జగన్‌పై టీడీపీ విమర్శలు

టిడిపి జిల్లా అధ్యక్షురాలు ఆది కృష్ణమ్మ

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :
వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టులను రద్దు చేసి రాయలసీమకు అన్యాయం చేసిందని టీడీపీ నాయకులు ఆరోపించారు. 2019-20 లో కీలక ప్రాజెక్టులు నిలిచిపోయాయని తెలిపారు. దీంతో త్రాగు, సాగునీటి సమస్యలు పెరిగాయని పేర్కొన్నారు. వైసీపీ నేతలు నారా చంద్రబాబు నాయుడుపై చేస్తున్న విమర్శలను ఖండించారు. పాత వీడియోలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. సీమ ఎత్తిపోతల పథకంపై అసత్య ప్రచారం జరుగుతోందన్నారు. అనుమతులు లేక పనులు చేయడం వల్లే ప్రాజెక్టులు ఆగిపోయాయని తెలిపారు. హంద్రీ నీవా ప్రాజెక్టులో బకాయిలు పెరిగాయని విమర్శించారు. టీడీపీ హయాంలో ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. రైతులకు నీరు అందించామని తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి నందమూరి తారకరామారావు పునాది వేసారని గుర్తు చేశారు.

అప్లికేషన్ అన్నిటిని పరిష్కరించడానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే కోట్ల

డోన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :
గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి అప్లికేషన్ పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలను ప్రజల నుండి వినత పత్రాలను స్వీకరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి నీటి సరఫరా రోడ్లు పింఛన్లు విద్యుత్ ఆరోగ్య సదపాల గురించి వినతి పత్రాల్లో ప్రజలు అందజేయడం జరిగింది అన్నారు వాటిని వెంటవెంటనే పరిష్కరించడానికి సంబంధి తధికారులకు ఆదేశాలు తయారు చేశారు అదేవిధంగా ప్రతి వినతి పత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటారని ప్రజలకు హామీ ఇచ్చారు ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు అభివృద్ధికి నిరంతరం కృషి

చేస్తానని స్పష్టం చేశారు ప్రజలకు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ వాటిని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారని ప్రజలకు భరోసా ఇచ్చారు గ్రీవెన్స్ లో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

జీఎస్టీ వసూళ్లలో పారదర్శకత - కలెక్టర్ డా.సిరి

: రూ.190 కోట్ల పెండింగ్ అరియర్స్‌కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై ప్రత్యేక పర్యవేక్షణ

కర్నూలు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :
పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రక్రియ కొనసాగించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జీఎస్టీ సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయ వనరులను మెరుగుపరచడంతో పాటు పన్ను వసూళ్లలో పారదర్శకత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలు తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ పొందుతున్నాయా లేదా అనే అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని కమర్షియల్ టాక్స్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఓర్వకల్ నోడ్ పరిధిలోని పరిశ్రమలు, కాంట్రాక్టర్ల వివరాలను సేకరించి రిజిస్ట్రేషన్ స్థితిని నిర్ధారించాలన్నారు. అలాగే నూతనంగా ఏర్పడనున్న పవర్ కంపెనీలకు కూడా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేయించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, రిజిస్ట్రేషన్ ఫీజులు సక్రమంగా చెల్లిస్తున్నారా అనే అంశంపై కఠినంగా పర్యవేక్షణ జరపాలని, పన్ను ఎగవేతకు అవకాశం లేకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం సుమారు రూ.190 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్న అరియర్స్‌ను త్వరితగతిన వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 38 ప్రాజెక్టులకు అవగాహన ఒప్పందాలు కుదిరినట్లు, అందులో 24 ప్రాజెక్టులకు జీవోలు జారీ అయినట్లు తెలిపారు. ఇప్పటికే పలువురు ప్రతినిధులు స్థలాలను సందర్శించగా, పది ప్రాజెక్టులకు పునాది రాళ్లు వేసినట్లు వెల్లడించారు. మిగిలిన పరిశ్రమల వివరాలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి జీఎస్టీ రిజిస్ట్రేషన్‌ను నిర్ధారించాలన్నారు. రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్, నేషనల్ హైవేలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జీఎస్టీ నంబర్ ఉన్నవారు, లేనివారి వివరాలను సమగ్రంగా సేకరించి కమర్షియల్ టాక్స్ శాఖకు అందించాలని ఆదేశించారు. కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లా 11 శాతం వృద్ధితో రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. రూ.778 కోట్ల లక్ష్యానికి 85 శాతం సాధించినట్లు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు, రేట్ల తగ్గింపులు ఉన్నప్పటికీ జిల్లా ఇతర ప్రాంతాల కంటే మెరుగ్గా ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తను ప్రజా ప్రతినిధిగా చేయడమే టిడిపి లక్ష్యం

– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:
పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తను ప్రజా ప్రతినిధిగా చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు తర్వలో జరగబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి స్థానం కల్పించి గెలిపించి మన సత్తాచాటుదామని,కార్యకర్తకు సముచిత స్థానం కల్పించామని రుజువు చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. కావున నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాంద్ర శివానందరెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి నాయకత్వంలో కూటమి నాయకులను కలుపుకొని గెలుపే లక్ష్యంగా శక్తివంచన లేకుండా కృషిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజా దర్భార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే : మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శాసనసభ్యులు గిత్తా జయసూర్య

పాల్గొని ప్రజల నుండి వచ్చిన సమస్యల వినతి పత్రాలను తీసుకొని వాటిని పరిశీలించి వెంటనే సంభంధిత అధికారులతో చర్చించి మీ పరిధిలో పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య లబ్దిదారులకు పంపిణి చేశారు. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన జే.పావని రూ.25,574, షేక్ సోఫియాబి రూ.28,800లు, బోయ జ్యోతి రూ.20,460లు, పింజరి తబ్జున్ రూ.71,718, బుగ్గన లలితమ్మ రూ.24,001ల చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి పంపిణి5 చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి-అర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ

- ఎమ్మిగనూరు,మంత్రాలయం నియోజవర్గాలలోని గ్రామాలలో పర్యటించిన అధికారులు
- ఎల్లెల్సీ నీటితో ఎస్ఎస్ ట్యాంక్‌లను పూర్తిగా నింపుకోవాలి

గోనెగండ్ల,ఏప్రిల్,17,ప్రభాతవార్త :
జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఈ వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్,డీఈ విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు,మంత్రాలయం నియోజకవర్గాలలో ఆయన పర్యటించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల, అలువాల, గుడికల్లు, చిన్నకొత్తిలి, హులహర్తి, నాలగదిన్నె, గ్రామాలలోని ఎస్ఎస్ ట్యాంక్‌లను పరిశీలించారు.అలాగే మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడుబూరు, రాంపురం ,నూగురు ఎస్ఎస్ ట్యాంక్‌లతో పాటు మరో ట్యాంక్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఈ మనోహర్ మాట్లాడుతూ తుంగభద్ర దిగువ కాలువ నీరు ఈనెల చివరి వరకు విడుదల కావచ్చును కావున ఆయా గ్రామాలలోని పంచాయతీ సిబ్బంది, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎస్ఎస్ ట్యాంక్‌లను ఎల్ఎల్సీ నీటితో నింపాలని కోరారు.ఈ వేసవిలో ఎల్లెల్సీ నీరు రావడం ఇదే చివరి సారి కావడంతో అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.జూలై నెల వర్షాలు కురిసి తుంగభద్ర డ్యామ్ నిండి కాలవలకు నీరు విడుదల ఆయ్యేవరకు ప్రస్తుతం విడుదల అయిన నీటినే వాడుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.కావున నీటితో ట్యాంక్‌లను పుల్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరెడ్డి,కాంట్రాక్టర్ ఆడ్వకేట్ చంద్రశేఖర్,టీడీపీ నాయకులు బేతాల బడేసా,వేణు,సిబ్బంది పాల్గొన్నారు.

గోనెగండ్ల మైక్రోఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ

మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్ఎస్ ట్యాంక్ దగ్గర ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు శుద్ధమైన తాగునీరు అందించేందుకు గాను మైక్రోఫిల్టర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఆపనులను శుక్రవారం ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్,డీఈ విద్యాసాగర్,ఏఈ శ్రీనివాసలరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.28లక్షలతో మైక్రోఫిల్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఏర్పాటు చేసే మైక్రోఫిల్టర్ ఎస్ఎస్ ట్యాంక్‌లో ఉన్న రావాటర్‌తో రోజుకు 20 లక్షల లీటర్లు నీటిని శుద్ధి చేసి గ్రామానికి సరఫరా చేయనుం ది.దీంతో గోనెగండ్ల, ఐరన్‌బండ గ్రామస్థులు శుద్ధమైన జలం తాగే అవకాశం రానుంది.అయితే ఈ పనులు ఈనెల అఖరికి పూర్తి కానున్నట్లు తెలిపారు.పనులను ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు శరవేగంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ నెల ఆఖరుకు గోనెగండ ్ల,ఐరన్‌బండ గ్రామాలలో ఉన్న దాదాపు 25 వేల మంది ప్రజలు శుద్దజలం తాగనున్నారు.ప్రస్తుతం కొళాయిలకు పచ్చగా ఉన్న నీరు వస్తుండటంతో గ్రామాలలోని చాల మంది ప్రజలు ఈ నీరు తాగడం లేదు.శుద్ద జలం నీటి క్యాన్‌లను ఒక్కటి రూ.15 కొని నీటిని తాగుతున్నారు.ఇక మైక్రోఫిల్టర్ ఏర్పాటు అయితే నీటి క్యాన్‌లను కొనాల్సిన అవసరం లేదని గ్రామాస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తల్లి ఇద్దరు పిల్లలను హత్య చేసింది.. మా బావనే..!

: చెల్లెలు మల్లికసుదా శరీరాలపై తీవ్రగాయాలు పోస్టుమార్టలో వెల్లడి : విషమిచ్చి చంపారంటూ ఆరోపనలు చేస్తున్న బావమర్ది

నంద్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్తప్రతినిది : నంద్యాల పట్టణంలోని ఎన్‌జిలో కాలనీలో జరిగిన తల్లి ఇద్దరు పిల్లలఆత్మహత్య కుసు పలుమలుపులు తిరిగి ట్విస్ట్‌గా మారిపోయింది. నంద్యాల జరిగినీ సంఘటన అప్పట్లో సంచనము సృష్టించింది. ఎన్జీఒ కాలనీలో నివాసముంటున్న మళ్లికాసుదా పిల్లలు అరేళ్ల ఈశాన్‌సాయి అరునెలల పసికందు పరిమళ అత్మహత్య చేసుకున్నారని విషయం విదితమే .అయితే దేవుడు ఉన్నాడు చేసిన పాపము దాగదు ని మరోమారు నిరూపణ అయింది. పోస్టు మార్టంలో నివేదిక నిందితుల క్షూరత్వాన్ని బట్టబయలు చేసింది. పోస్టు మార్టం నివేదికలో మృతురాలి శరీరముపై పదికి పైగా గాయలు ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపద్యములోమృతురాలు సోదరుడు కార్తీక్ విలేకర్ల సమావేశము సంచలన విషయాలు కన్నీటి పర్వముతో ఘాటుగా బయటపెట్టారు. అయన మాట్లాడుతూ నా సోదరి మల్లికాసుదాకు ముత్యాపాడుకు చెందిన ఉదయ్ కిరణ్‌కు పదేళ్ల క్రితము వివాహము అయిందన్నారు. మా బావ ఎరువుల అంగి

నిర్వహిస్తూ పలుకుబడి డబ్బులు అదిక మొత్తం సంపాదించారు. వారి కుటుంబం సాపీగా సాగుతూ వారికి అరు ఏళ్ల ఈశాన్, అరు నెలల పసిలకందు ప్రవశిత ఉన్నారన్నారు,. కొద్ది రోజులగా వారి కుటుంబములో చిన్న చిన్న గొడవలు జరిగిన సమయంలో ఇద్దరిని సర్దిచెపాప్పవాడినిఒ అన్నారు. జనవరితో ఏమి జరిగిందో ఏమో మా అక్కా పిల్లలు అత్మమత్యచేసుకున్నారనే సమాచారము వచ్చిందన్నారు. అప్పుడు అందరము అత్మహత్యపై అనుమానాలు ఉన్నాసాక్ష్యాలు లేక పోవడముతో సైలేంటెగా ఉన్నామన్నారు. అప్పట్లో అత్మహత్య జరిగిన వెనుక పక్కా ప్లాన్ ప్రకారము హత్య చేశారని సంచలన ఆరోపనలు చేశారు. అత్మహత్య కాదు క్రూరంగా మా బావ అతని కుటుంబ సభ్యులు అందరూ కలిసి మా అక్కకు , అన్నెం పుణ్యం తెలియని పిల్లలను బలవంతంగా నోటిలో పురుగుల మందు తాగించి అత్మహత్యగా చిత్రీకరించారని రోదిస్తు చెప్పడము విశేషము.పోస్టు మార్టం రిపోర్టులో తన సోదరి శరీరంపై పదికి పైగా గాయలులున్నాయని చెప్పారు. ఇదంతా బయటికి ఎవరికీ తెలయకుండా అ ఇంటిలో ఉన్న సొరంగ మార్గంగుండా వచ్చి మానవత్వము అనేది లేకుండా కట్టుకున్న బార్యన్ని పిల్లలను అతి కిరాతముగా పురగుల మందు తాగించి దారుణ హత్య చేశారని అరోపించారు. అయనకు ఉన్న పలుకుబడి తో కేసును నీరుఈగార్చే విదముగా చేయడానికి ప్రయత్నము చేస్తూ తనను కూడా చంపేస్తాం అంటు వాట్స్‌అప్ మేసేజ్‌లు పంపిస్తున్నాడని మీడియా కు చూపించారు. డబుబన పలుకుబడి ఉండడముతో కేసు ఉపసంహారించుకుంటే డబ్బులు ఇస్తామను అశ చూపిస్తు ఒక వైపు మరో నాకు డబ్బులు,రాజకీయ పలుకుబడి ఉందని బెదిరిస్తున్నారని న్యాయశాఖ పోలీసు శాఖ మా సోదరి కుటుంబానికి న్యాయ చేసి మా కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని వేడుకున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్,హోమినిస్టరు అనిత ఇలాంటి క్రూరుడికి కఠినంగద శిక్షించాలని కోరారు..

19న అవోపా, వామ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం..

: ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆదోనిలీగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; ఈనెల 19వ తేదీన ఆదోని పట్టణంలోని ఇందిరా నగర్ (రామాలయం పక్కన)లోని ప్రభుత్వ స్కూల్‌లో అవోపా మరియు వామ్ ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య పరీక్ష శిబిరం, కంటి వైద్య పరీక్షా శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాకుబాళ్ నాగేష్, అవోపా, వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. శుక్రవారం వారు అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాకుబాళ్ నాగేష్ మాట్లాడుతూ అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్), వామ్ (ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ) సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ మరియు శాంతిరామ్ ఆసుపత్రి, ఏషియన్ వ్యాస్కులర్ ఆసుపత్రి సహకారంతో ఈ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో అర్హులైన వారికి 4500 విలువ గల రక్తనాళాల పరీక్షలు, కన్సల్టింగ్ సర్వీసులు ఏషియన్ వ్యాస్కులర్ ఆసుపత్రి ద్వారా ఉచితంగా చేయించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి డాక్టర్ల సలహా మేరకు ఉచిత కంటి శుక్లం ఆపరేషన్లు నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి లో ఎన్టీఆర్ వైద్యసేవ సహకారంతో చేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలోనే వసతి, భోజనం, మందులు, రానుపోనూ రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 7337321810, 9980269662 నంబర్‌లను సంప్రదించాలని కోరారు.

గురుకుల కళాశాలలకు ఎంపికైన కోసిగి విద్యార్థులు..

కోసిగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : కోసిగి మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు గురుకుల ఇంటర్ కళాశాలకు ఎంపికైనట్లు హేమశ్రీ నిర్వహకులు కోడి రాజేష్ తెలిపారు..విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించిన ట్యూటర్ కోడి రాజేష్ కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.. మారుమూల ప్రాంతమైన ఈలాంటి చోట నుండి ముగ్గురు విద్యార్థులు గురుకుల ఇంటర్ కళాశాలకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు.. కోసిగికి చెందిన అఖిల్, తారక్ అనే విద్యార్థులు కర్నూలు సమీపంలోని చిన్నటేకూర్ గురుకుల కళాశాలకు, స్నేహిత అనే విద్యార్థిని గుత్తి గురుకులానికి ఎంపికైనట్లు తెలిపారు..తమ పిల్లలు ఇలా గురుకులానికి ఎంపిక కావడం పట్ల విద్యార్థిల తల్లిదండ్రులు హేమశ్రీ ట్యూటర్ నిర్వహకుడైన కోడి రాజేష్‌ను అభినందించారు.

అగ్ని ప్రమాద బాధితులకు టిడిపి,వైసిపి నాయకులు భరోసా..!

పెద్దకడబూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన పెద్దకడబూరులో లక్ష్మీ పేట నందు జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన జెల్లి ఆంజనేయ కొట్టం పూర్తిగా కాలిపోవడంతో శుక్రవారం సమాచారం తెలుసుకున్న టిడిపి, వైసిపి నాయకులు టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు తలారి అంజి మెట్రు రామాంజనేయులు కుటుంబాన్ని సభ్యులను పరామర్శించి 10,000 ఆర్థిక సహాయం అందించారు అలాగే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువనేత ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10,000 ఆర్థిక సాయం అందజేశారు నగదు తో పాటు నిత్యవసర సరుకులు అందజేశారుఅగ్ని ప్రమాద కుటుంబానికి అండగా ఉంటామని భరోసాఇచ్చారు. పలువురు టిడిపి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

భారత జనాభా లెక్కల గణాంకాల ప్రారంభం

ఆత్మకూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రజలు భారత జనాభా గణాంకాలను ఆన్లైన్లో నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్) కార్యక్రమం శుక్రవారం ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు ముందుగా ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి చందరిగిరి వెంకటశివ తెలిపారు.శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో వివిధ మండలాల తాసిల్దార్ల కార్యాలయ సిబ్బందితో కలిసి వారి యొక్క కుటుంబ సభ్యుల వివరాలను జనాభా లెక్కల్లో ఆన్లైన్ నమోదు చేసుకున్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ అధికారులకు ప్రజలు , జనాభా లెక్కలు 2027లో స్వీయ గణన కార్యక్రమం ప్రధాన భాగంగా 16 ఏప్రిల్ 2026 నుండి 30 ఏప్రిల్ 2026 వరకు నిర్వహించబడుతుంది. అందువల్ల ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జూపాడు బంగ్లా తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ , డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం. నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్లు కిషోర్ , రామచంద్రరావు, రవి, ఆర్డీవో సీసీ జగదీష్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి, జూనియర్ అసిస్టెంట్ మాలిక్ సిబ్బంది పాల్గొన్నారు.

రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో ఫైర్‌షెష్టి అవగాహన సదస్సు

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని రాంకో సిమెంట్స్ వారు కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం ఫైర్ షెఫ్టి వీక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై రాంకో భద్రత విభాగ అధికారి సెంథిల్‌కుమార్, భద్రత నిపుణులు వివరంగా అవగాహన కల్పించారు. రాంకో భద్రత సిబ్బంది, ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలో వివరంగా చూపించారు. పాఠశాల హెచ్‌ఎం కొండప్ప మాట్లాడుతూ ఈతరహా కార్యక్రమంలో విద్యార్థుల్లో భద్రతపై అవగాహన కలుగుతాదని తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులు అగ్నిప్రమాదాలపై అవగాహన పొందడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించే నైపుణ్యాలు అభివృద్ధిచేసుకోవాలని ఈకార్యక్రమంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత మేనేజర్ నాగరాజు, భద్రతా విభాగం అధికారులు యాదయ్య రెడ్డి, సలీం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు



బేతంచెర్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: వ్యాపారులు, దుకాణా నిర్వాహకులు, గ్యాస్ ఏజెన్సీలు నిర్వహించేవారు తూకాల్లో, కొలతల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం వివిధ తనిఖీలను చేపట్టిన ఇన్‌స్పెక్టర్ డోర్ డెలివరీచేసే హెచ్‌పి గ్యాస్ సిలిండర్ల ఆటోను తనిఖీచేయడం జరిగింది. సిలిండర్ల తూకాల్లో ఎలాంటి అవకతవకలున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులు గ్యాస్ సిలిండర్లను తూకం వేసి ఇవ్వాలని కోరితే కోరిన విధంగా సప్లయి చేయాలని సూచించారు. వీటిలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రీసర్వేకు రైతులు సహకరించాలి



కొత్తపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని కొత్తపల్లి తహశీల్దార్ ఉమారాణి కోరారు. ఆమె శుక్రవారం మండల పరిధిలోని సిద్దేశ్వరం గ్రామంలో రీసర్వే డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ, గ్రామ సభ నిర్వహించి సర్వే పనులు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సమగ్ర సర్వేతోనే భూ సమస్యలకు పరిష్కారం దొరకుతుందని అధికారులు జారీచేసే సర్వే నోటీసులను స్వీకరించి సూచించిన సమయానికి క్షేత్రస్థాయిలో రైతుల అందుబాటులో ఉండాలన్నారు. ఈరీసర్వేతోనే భూ సమస్యలు తొలుగుతాయని ఈసర్వేకు రైతులు సహకరించాలని ఆమె అన్నారు. గ్రామ నాయకులు లింగన్న, చంద్రారెడ్డి, గ్రామరెవిన్యూ అధికారి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

మసీదుకు స్థలాన్ని ఉచితంగా అందజేసిన ఆళ్లగడ్డ హరి సర్వోత్తమరావు

పాములపాడు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: పాములపాడు గ్రామంలో జామియా మసీదు విస్తరణ కోసం సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆళ్లగడ్డ హరి సర్వోత్తమరావు 8 సెంట్ల స్థలాన్ని ఉచితంగా ముస్లీం మతపెద లకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ముస్లీం మతపెద్దలు హరి సర్వోత్తమ రావుకు కృతజ్ఞతలు తెలిపి పూలమాలలు వేసి దుశ్శాలువలతో సన్మానించారు. మౌలాన అబ్దుల్ సుబాన్, హారీఫ్, కాశీం సాహెబ్, ఖాజామోహిద్దీన్, ఇస్మాయిల్, అబ్దుల్ బషీర్, మాబు, నబి రసూల్,ఉస్మాన్,అన్వర్,నవీన్,బాష,ముర్తుజావలి,బషీర్ జలాల్ సాహెబ్‌లు మాట్లాడుతూ ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావు వారి పూర్వీకుల నుండి గ్రామఅభివృద్ధికి ఎంతగానో సహాయంచేశారని మతాలకు అతీతంగా అన్నివర్గాలవారికి తమసహాయాన్నిఅందించి దాతృత్వాన్ని చాటుకుంటున్నారన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ



ఆదోని విద్య, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఆదోనిలోని కేజీబీవీ మైనారిటీ హాస్టల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు గౌసియా 487 మార్కులు బికే లక్ష్మి 487 రెండవ ర్యాంకులు సాధించగా సానియా 477 కాసిం బి 477 మూడవ ర్యాంకుల సాధించారు ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ అంజలిదేవి విద్యార్థులను అభినందించారు విద్యార్థ ఉత్తమ ఫలితాలను సాధించాలంటే క్రమశిక్షణ అవసరమని అలాగే అధ్యాపకుల కృషి కూడా ఉందని ఆమె కొనియాడారు ఈ సందర్భంగా అధ్యాపకులను ప్రిన్సిపల్ అంజలి దేవిని విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు ఈ సందర్భంగా కల్లుబావి రాజు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలను కొనియాడారు అలాగే అధ్యాపకులు ప్రిన్సిపాల్ అంజలి దేవి నీ సన్మానించి విద్యార్థులు తల్లిదండ్రులు కలలు నిజం చేయాలని దానికి విద్యార్థులు ఎంతో కృషి పట్టుదలతో చదువులు కొనసాగించి ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఘనంగా స్పోర్ట్స్ కల్చరల్ డే

: ఇన్ఫినిటీ సంస్థ నుంచి రూ.4.16 లక్షల విలువైన ఫర్నిచర్, కిట్ల పంపిణీ



బనగానపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్పోర్ట్స్ కల్చరల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రీమతి బి.సి. ఇందిరా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్స్ సంస్థ రీజనల్ మేనేజర్ చాంద్ బాష, ఏరియా మేనేజర్లు శ్రీనివాస రెడ్డి, అశోక్, బ్రాంచ్ మేనేజర్ షఫీ పాల్గొన్నారు. ఇందిరా రెడ్డి విద్యార్థినులతో మమేకమై సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇన్ఫినిటీ సంస్థ బాలికల పాఠశాలకు దాదాపు రూ.4,16,000 విలువైన 50 డెస్కులు, 35 కుర్చీలు, 6వ నుంచి 9వ తరగతి విద్యార్థినుల కోసం పరీక్షా సామగ్రి కిట్లను అందించడం ప్రశంసనీయమని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవుల సమయంలో తల్లిదండ్రులకు సహాయపడుతూ కుటుంబ ఆదాయం-వ్యయాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. స్టేజ్ ఫియర్ లేకుండా చిన్నప్పటి నుంచే మాట్లాడే అలవాటు చేసుకోవాలని, విద్యార్థి దశలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. అలా చేస్తే భవిష్యత్తులో తల్లిదండ్రులను ఇబ్బందులు లేకుండా చూసుకునే స్థాయికి ఎదగగలరని అన్నారు. పాఠశాలకు అవసరమైన మరుగుదొడ్లు, గ్రౌండ్ లెవెలింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయించేందుకు మంత్రితో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం ఇన్ఫినిటీ సంస్థ అందించిన కిట్లను విద్యార్థినులకు ఇందిరా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు ఇన్ఫినిటీ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడి సేవలు భేష్..

చాగలమర్రి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మాతా శిశు సంరక్షణలో అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, వైద్య ఆరోగ్య విషయాల ద్వారా గర్భవతులు బాలింతలకు, చిన్నపిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఇచ్చే సలహాలు, సేవలు భేష్ అని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ తేజేశ్వరి ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ అన్సర్ భాష అభినందించారు. శుక్రవారం చాగలమర్రిలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా 9వ రోజు పనికిరాని స్థానిక వస్తువులతో పూర్వ ప్రాథమిక విద్యార్థులకు అవసరమయ్యే విధంగా బొమ్మలు తయారు చేయుట గురించి పురుషులకు సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. పురుషులకు బొమ్మలను తయారు చేయి పద్ధతులు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. బొమ్మల తయారీలో పురుషులకు పోటీలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, మోలాలి, ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ , అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సహాయకులు, అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

టాపర్ గా నిలిచిన కేసరి లావణ్య

: అభినందించిన ప్రిన్సిపల్,అధ్యాపక బృందం

చిప్పగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : చిప్పగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి టాపర్ గా నిలిచిన కేసరి లావణ్య మరియు తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపల్ వరదరాజులు మరియు అధ్యాపక బృందం అభినందించారు.శుక్రవారం స్థానిక చిప్పగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు టాపర్ లావణ్య తో పాటు తండ్రి లక్ష్మీకాంత్ ను అభినందించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన కేసరి లావణ్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు నందు 403/455 మార్కులను అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటుకోవడం ఎంతో తమకు గర్వంగా ఉందన్నారు. మున్ముందు కూడా లావణ్యను విద్య నందు మరింత ప్రోత్సహించి, ఉన్నతంగా ఎదిగేలా చూడాలని లక్ష్మీకాంత్ కు వారు సూచించారు.అభినందించిన వారిలో అధ్యాపక బృందం సుబ్రహ్మణ్యం,పక్కిరప్ప,రఫీ,సుధీర్,వసంత పాల్గొన్నారు.

జాతీయ అంధత్వ నివారణపై అవగాహన సదస్సు



కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగారి కార్యాలయంలో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, కంటి వైద్యులు మరియు సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అంధత్వ నివారణ మరియు దృష్టిలోప నివారణకు సంబంధించిన ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ వినియోగంపై వివరాలు తెలియజేశారు. ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ, ఏప్రిల్ 1 నుండి అన్ని ఆసుపత్రులు తమ వద్ద నిర్వహించిన కంటి ఆపరేషన్ల రోగుల వివరాలను ఎన్ పి సి బి పోర్టల్‌లో నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్ గారు మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఆసుపత్రి ఈ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కంటివైద్యశాలలు, ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులు, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జాఫ్రులా మరియు అంధత్వ నివారణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పందిపాడులో రైతులకు అవగాహన కార్యక్రమం



కర్నూలు అర్బన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : కల్లూరు మండలంలోని పందిపాడు గ్రామంలో భూ మాతా సంరక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ సి., ఏ డి ఏ అరుణ, డి ఆర్ సి, ఏ ఓ నాగ సరోజమ్మ, మండల వ్యవసాయ అధికారి విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఎలినినో ప్రభావంపై రైతులకు వివరించారు. పంట మార్పిడి విధానాలు పాటించడం, భూసార పరీక్షలు చేయించడం, రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచడం ద్వారా భూసారాన్ని మెరుగుపరచి అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. అలాగే పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి జీవామృతంతో పిచికారీ చేయడం ద్వారా పెట్టుబడులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

స్వీయ గణనలో పాల్గొనండి..

: కలెక్టర్ డా.సిరి జనగణన : 2027లో భాగంగా డిజిటల్ స్వీయ గణన ప్రారంభం..

కర్నూలు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : జిల్లా ప్రజలు జనగణనలో భాగంగా నిర్వహిస్తున్న స్వీయ గణన ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి కోరారు. భారతదేశ జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ విధానం ద్వారా కలెక్టర్ తన మొబైల్ ఫోన్‌లో సంబంధిత పోర్టల్ ద్వారా స్వయంగా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 16 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించబడుతున్న స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన ప్రక్రియ సులభమైనది, వేగవంతమైనది, పారదర్శకమైనదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవచ్చని వివరించారు. మొట్టమొదటిసారిగా జనగణన ప్రక్రియలో డిజిటల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఇది పారదర్శకతతో పాటు సమగ్ర సమాచార సేకరణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. జనగణన ద్వారా సేకరించబడే సమాచారం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వీయ గణనలో చురుకుగా పాల్గొని జనగణన విజయవంతానికి తోడ్పడాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

నాలుగో మైలురాయి వద్ద అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు..!



పెద్దకడుబూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు నుండి ఉరుకుంద వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు పెద్దకడుబూరు మండల పరిధిలో హెచ్ మురువణి గ్రామానికి సమీపంలో నాల్గవ మైయిల్ రోడ్డువద్ద ఆర్టీసీబస్సు అదుపుతప్పి పోలాల్లో కి దూసు కెల్లడంతో బస్సులో ఉన్న ప్రయాణీకులకు ఎటువంటి ప్రమాదం జరగక పోవుడం తో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు రోడ్డు పనులు చేపట్టే కంట్రాక్టర్ నిర్లక్ష్యధోరణ వల్ల రోడ్డు నిర్మాణం పనులు ఆర్ధాంతంగా నిలిచి పోయాయిని ప్రయాణికులు వాపోయారు. రోడ్డు మరమ్మత్తుపనులు చేపట్టి సగంతో వదిలి వేయడం వలన బస్సు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకు వెళ్ళిందని ప్రయాణీకులు తెలిపారు కాబట్టి ఇకనైనా ఆర్ అండ్ బి శాఖాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాని వివిధ గ్రామాల ప్రజలు అధికారులను. ప్రజాప్రతినిధులను కోరారు.

ఏక పంట విధానం వద్దు..

: ఎల్ ని నో ప్రభావం ఉండనుంది.. : రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి..



చిప్పగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఎల్ ని నో ప్రభావం ఉండనుందని, రైతులు ఏకపంట విధానం చేపట్టవద్దని,కనీసం మూడు లేక నాలుగైదు పంటలు/కూరగాయలు పండించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చిప్పగిరి మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని నగరడోన గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్వేత,రేవన్న,రంగన్న ఆధ్వర్యంలో హాఫ్ మూన్ నమూనాలో నీటి సంరక్షణ చేపట్టడం కొరకు ప్రణాళికలు రూపొందించడంపై పర్యటించారు.పిఎమ్డిఎస్/ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో విత్తనం వేసుకోవాలన్నారు.ప్రతి రైతు గూగుల్ ప్లే స్టోర్ నందు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని,ఎరువులు కొనాలంటే ఏఐఎంఎస్ తప్పనిసరి అని చెప్పారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రమాదేవి,విఏఏ సాయికృష్ణ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హనుమన్న, హనుమంతు,ఎన్ఎఫ్ఎఫ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

వెల్దుర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : స్థానిక టిడిపి (సుబ్బరాయుడు) కార్యాలయంలో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు కొరపోలు నాగేంద్ర ప్రసాద్ తల్లి దండ్రులు నారాయణ శర్మ, అన్నపూర్ణమ్మ సహాయ సహకారాలతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కర్నూల్ నగరంలోని రమేష్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న కంటి వైద్య నిపుణురాలు శ్రీమతి డాక్టర్ లక్ష్మీప్రసన్న చేతుల మీదుగా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వయంప్రభతో కలిసి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీమతి డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ కంటి సమస్యలు ముఖ్యంగా వయసు పెరుగుతున్న అందరికీ వస్తాయని ప్రతి ఒక్కరూ కళ్ళను కంటి వైద్యులతో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నారని వాటిని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ తరఫున శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత హిందీ పండిట్ శ్రీమతి స్వయంప్రభ, వైద్య సహాయకులు దిలీప్ ,హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహానాయుడు, వైద్యం రామానాయుడు, సత్యం, ప్రతాప్, క్రికెటర్ శ్రీకాంత్, రమణ, డాక్టర్ పోతులూరి ఆచారి, స్వాములు, లాయర్ గిరిబాబు, మహేష్, కురువ రామకృష్ణ, శాంతి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

గవర్నమెంట్ కళాశాలాలు ఉత్తమ ఇంటర్ ఫలితాలు

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :ఎమ్మిగనూరు మండలం కడివెళ్ళ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్, ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ టి ఉషారాణి తెలిపారు. మండల పరిధిలో కడివేళ్ల ఆదర్శకళాశాల ప్రిన్సిపాల్ టి ఉషారాణి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను కళాశాలకు చెందిన జె షమీల 969 ప్రథమ స్థానం, వరాంజినమ్మ 940 ద్వితీయ స్థానం,తృతీయ స్థానం జి కె ఉష 913, ఎంపీసీ విభాగంలో ఇర్ఫాన్ 950,సరస్వతి 887,హారిక 882, సీఈసీలో హుస్సేన్ బి 819, జ్యోతి 753 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో సీఈసీ విభాగంలో నడవలయ్య 395,ఉషారాణి 389 ఎంపీసీలో పల్లవి,తులసి 413, బైపీసీలో ఉమాదేవి 397 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు అభినందించారు.

అగ్నిమాపక వారోత్సవాలు



ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : అగ్నిమాపక వారోత్సవాల భాగంగా 4 వ రోజు అగ్నిమాపక కేంద్రాధికారి జి రామాంజినేయులు అద్వర్యంలో అగ్ని ప్రమాదాలు, గ్యాస్ సిలిండర్ లీక్ అయి ప్రమాధాలు జరగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా కేంద్రాధికారి జి రామాంజి నేయులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణం లో మార్కెట్ యార్డ్ నుండి అన్నా క్యాంటీన్ వరకు ర్యాలీ గావెళ్లి ప్రజలకు అగ్ని ప్రమాదాల, పై అవగాహనా కల్పించారు.ఎవరు అదెర్య పడకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు.అనంతరం కరపత్రాలు పంచి అక్కడ నుండి మాచాని సోమప్ప ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాటశాల లో విద్యార్థిని, విద్యార్థులు కు అగ్ని ప్రమాదాల పై అవగాహనా, మోకడ్రిల్, గ్యాస్ ప్రమాదాల,ఎలా నివారించాలి దాని పై విద్యార్థులు కు వివరించారు. తరువాత వాల్ పేపర్స్ అతికించారు. ఈ కార్యక్రమం లోఅగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై అవగాహన సదస్సు

బనగానపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాటర్‌పాజిటివ్ ఆంధ్ర" అనే అంశంపై స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. లలిత ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. సమన్వయకర్త కౌశల్య దేవి పర్యవేక్షణలో కార్యక్రమం సక్రమంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సమన్వయకర్త కౌశల్య దేవి, అధ్యాపకులు కలిసి నీటి సంరక్షణ, సమర్థవంతమైన వినియోగం, వర్షపు నీటి నిల్వ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీటి వనరులను కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. వాటర్‌పాజిటివ్ ఆంధ్ర" లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె. వసుంధర, డాక్టర్ మహమ్మద్ గౌస్, ఉమామహేశ్వర్ రెడ్డి, వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

బత్తిని కుబేర్నాథ్ ఎన్నిక పట్ల హర్షం

ఆదోని, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బత్తిని కుబేర్నాథ్ ఎన్నిక పట్ల ఆదోని పట్టణ రజక సంఘం అధ్యక్షుడు సతీష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎన్ డి బి ఎల్ ఫ్యాక్టరీలో బత్తిని కుబేర్నాథ్ ను రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తమ శ్రేయోభిలాషి అయినటువంటి బత్తిని కుబేర్నాథ్ జాతీయ బి సి సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నటువంటి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు,జాతీయ బి సి సంక్షేమ సంఘం వర్కింగ్ అధ్యక్షులు అరుణ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కుబేర్నాథ్ సేవాభావం కలిగిన వ్యక్తి కావడంతో వెనుకబడిన కులాలను ఏకతాటిపై తీసుకు వచ్చిసంక్షేమ అభివృద్ధికి కృషిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు రజక సంఘం భారీ ఎత్తున కుబేర్నాథ్‌ను సన్మానించారు. ప్రధాన కార్యదర్శి నాగప్ప, కోశాధికారి నాగరాజు, అడ్వకేట్ నగేష్, బేరి ఈరన్న,పెద్ద రామన్న,చిన్న నాగప్ప,శ్రీనివాసులు,కుంట ఈ రన్న, నాగరాజ్, కిషోర్, బిల్డర్ తాయన్న, తిక్కన్న, వీరేష్, రాఘవేంద్ర, నాగ, నాగప్ప పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణం.. నెరవేరేనా..!?

(మొదటి పేజీ తరువాయి) : ప్రయాణికులకు ఎంతో ఊరట కల్పించిన వారు అవుతారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధిపై కొత్త రైల్వే మార్గానికి అనుమతులు ఇచ్చే విధంగా పాలకులు అధికారులు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని భక్తులు పడుతున్న కష్టాలను ప్రయాణాన్ని ప్రమాదాలను నివారించే విధంగా ఆత్మకూరు ప్రాంతాన్ని రైల్వే జంక్షన్ గా ఏర్పాటు చేస్తే మహా నగరాలతో పాటు ఆత్మకూరు ప్రాంతం కొత్త రైల్వే రాకతో అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంత ప్రజల నమ్మకం. ఆత్మకూరు ప్రాంతానికి రైలు మార్గం వస్తే... శ్రీశైలానికి 47 కి మీటర్ల దూరమే రైలు ప్రయాణం. ప్రతి సంవత్సరం శ్రీశైలం పుణ్యక్షేత్రంలో వెలసిన మల్లికార్జున భ్రమరాంబిక దేవి ఆశీస్సుల కోసం సుదూర ప్రాంతాల నుండి కన్నడికులు మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన భక్తాదులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉగాది బ్రహ్మోత్సవాలకు నల్లమల అటవీ మార్గంలో ఆత్మకూరు మీదుగా పాదయాత్రగా తరలి వెళ్తారు ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు నుండి శ్రీశైలానికి కొత్త రైలు మార్గం ఏర్పాటు చేస్తే 47 కిలోమీటర్ల దూరంలోనే రైలు ప్రయాణముతో భక్తులకు ఎంతో అవకాశం కల్పించిన వారు అవుతారు శ్రీశైలం మార్కాపురం విజయవాడ అచ్చంపేట మహబూబ్ నగర్ హైదరాబాద్ కొల్లాపురం మీదుగా రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఆత్మకూరు ప్రాంతానికి నూతన రైల్వే మార్గం నియమిస్తే ఎన్నో పుణ్యక్షేత్రాలు అభివృద్ధి చెంది పర్యాటక రంగంగా ఏర్పడుతుంది. ఆత్మకూరు ప్రాంత ప్రజల దశాబ్దాల కళ నూతన రైల్వే మార్గంతో నైనా నెరవేరుతుందా అనే విషయాన్ని వేచి చూద్దాం..

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

వెలుగోడు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: జిల్లా ఉద్యాన శాఖ మరియు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వెలుగోడులో శుక్రవారం ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు చేసే రైతుకు ఒక ఎకరాకు 50 మొక్కలు చొప్పున సంవత్సరం వయస్సు గల మొక్కలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఒక హెక్టార్‌కు రూ.10,500లు చొప్పున ఆయిల్ పామ్ పంటకాయ ఖర్చులకు అంతర్పంట సాగు కొరకు ప్రోత్సాహకంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్‌మొక్కలు సాగు చేసుకుంటే 4వ సంవత్సరం నుండి దిగుబడి వస్తుందని, ఏడాదికి రూ.లక్ష నుండి రూ.1.50 వేలు ఎకరానికి ఆదాయం పొంద వచ్చన్నారు. ఈ పంటను సాగు చేసుకునేందుకు ప్రధానంగా నీటి వసతి కలిగి ఉండాలని, ఆసక్తి కలిగిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాలలో సంప్రదిస్తే పతాంజలి కంపెనీ సిబ్బంది మరియు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మొక్కలు అందించగలమన్నారు. హార్టికల్చర్ ఆఫీసర్ చందన, ఏఓ స్వాతి, పతాంజలి మేనేజర్ ఎస్.రమణారెడ్డి, డిప్యూటి మేనేజర్ నాగరాజు, రైతు కాసారపు రఘుస్వామిరెడ్డి, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

ఎం.కొట్టాలలో త్రాగునీటి సమస్య రోడ్డెక్కిన గ్రామస్తులు

ఆలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎం.కొట్టాల గ్రామంలో గత రెండు నెలలుగా త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దీనిపై అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదంటూ శుక్రవారం నిరసిస్తూ గ్రామస్తులు ఖాళీ బిందెలతో ఆర్.డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. అనతరం అంబేద్కర్ సర్కిల్‌లో ధర్నా చేపట్టడంతో ట్రాఫిక్ స్థభించింది. దీంతో అధికారులు స్పందించి నీటి సమస్యను వెంటనే పరిష్కారిస్తామని ఆంధోళన విరమించాలని కోరడబంతో వారు శాంతించారు. వైయస్సార్సీపి ఆర్టిఐ జిల్లా నాయకులు కొట్టాల రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా ఎరువులు విత్తనాలు విక్రస్తే కఠిన చర్యలు

తుగ్గలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: మండలంలో ప్రభుత్వ అనుమతి(లైసెన్స్) లేకుండా ఎరువులు, విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయశాఖ అధికారి సురేష్‌బాబు హెచ్చరించారు. మండలంలోని అమీనాబాద్, జొన్నగిరి ప్రాంతాల్లో అనధికారికంగా కందులు వివిధ రకాల విత్తనాలు విక్రయాలు ఎక్కువ జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని ఏవో తెలిపారు. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు ముమ్మురం చేస్తామని, నిభంధనలు అతిక్రమించే వారిపై దాడులు నిర్వహించి విత్తోనాలను స్వాధీనం చేసుకోవడమే గాక వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. నకిలీ విత్తనాల వలన రైతులు మోసపోకుండా ఉండేందుకు రైతులు తప్పని సరిగా ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. డీలర్ల వద్ద విత్తనాలు కొంటే తప్పని సరిగా బిల్లు తీసుకోవాలని, ఏదైన లోపం వుంటే ఈ బిల్లు ద్వారా డీలర్‌ను ప్రశ్నించేందుకు అవకాశం ఉంటుందని, ఎవరైన నకిలీ విత్తనాలు అమ్మితే వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంఈఓ.2

నందికొట్కూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాధికారి..2 శ్రీనువాసులు అకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన ఆహారాన్ని పరిశీలించి మెను ప్రకారం చేశారా లేదా ఎంత మంది విద్యార్థులు ఉన్నారు అందరికి ప్రభుత్వ నిభంధనలు మేరకు అహారం ఇవ్వాలని, నిభంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన తెలిపారు. విద్యార్థులు భోజనం చేసే ప్రాంతంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

జొన్నగిరి ఎస్సీ కాలనీలో తీరిన నీటి కష్టాలు

తుగ్గలి,ఏప్రిల్ 17,ప్రభాతవార్త: మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఎస్సీ కాలనీలో గత కొంత కాలంగా వేధిస్తున్న త్రాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. నీటి ఎద్దడిని నిరసిస్తూ శుక్రవారం కాలనీవాసులు, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు సుంకప్ప ఆధవ్యంలో ఖాళీ బిందెలతో స్తానిక సచివాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఇటీవల పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ గ్రామంలో అభివృద్ది పనుల ప్రారంభోత్స వానికి వచ్చిన సమయంలో కాలనీవాసులు నీటి కష్టాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అయిన క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కాక పోవడంతో అగ్రహించిన కాలనీవాసులు శుక్రవారం ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున ఆంధోళనకు దిగారు. దీంతో పంచాయితీ సెక్రటరీ కాలనీవాసులకు సాయంత్రం లోపు త్రాగునీటి సమస్య పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్తానిక టిడిపి నాయకులు బీసీ సెల్: మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, జైరాముడు, లక్ష్మణస్వామి, హోటల్ మల్లి, కాలనీలో పర్యటించి నీటి సరఫరాకు ఉన్న అడ్డంకులను తొలగించి ఎస్సీ కాలనీ నీటి కష్టాలను పరిష్కారం చేశారు.

అటోనగరులో క్షుద్ర పూజలు?

: నన్ను హత్య చేసేందుకే ఇలాంటి పూజలు అధ్యక్షుఉల జాకీరు వుశేని

నంద్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల పట్టణ శివారులో క్షుద్ర పూజలు చేవారంటు అ నగరు అద్యక్షులు జాకీరు వుశేని పోలీసులకు సంచలన అరోపనలు చేశారు. గత కొంత కాలంగా నంద్యాల అటోనగరు పత్రికల్లోకి ఎక్కుతుంది పలు వివాదాలు చోటు చేసుకుంది. అందులో బాగంగా తననుహత్య చేయాలనే క్షుద్ర పూజలు చేశారంటు .జాకీరు వుశేని పోలీసులకు పిర్యాదు చేవారు. ఈ పూజలు చేసిన సంఘటన బయట అమర్చిన సిసకెమెరాల అదారము గా విషయం బయట పడిందన్నారు. సిసకెమెరాలు తన కార్యాలయం వద్ద చల్లిన వస్తువులు చూసిభయపడిన జాకీరు వుశేని వెంటనే పోలీసులకు సమాచారము అందించారు,. ఈ సందర్బముగా జాకీరు వుశేని మాట్లాడుతూ అటోనగరు ఏర్పాటుకు ఎంతో మంది కృష్టి చేవారన్నారు. గతంలోపట్టణంలోమెకానిక్ దుఖాణాలు ఉండేవని ఎందరో అటు ఇటు తిరుగుతూ రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందేవారన్నారు. అటో నగరుఏర్పాట్లు చేస్తే అందరికీ వ్యాపారాలతో పాటు మృత్యువాత పడరనే ఉద్దేశంతో అందరి మేలు అటోనగరు ను ఏర్పాటకు కొందరి పెద్దల సహకారముతో చేశారన్నారు అటో నగరు ఏర్పాటు కావడముతో అందరి కోరిక మేరకు అటోగనరు అపసోషియేషన్ అద్యక్షలుగా ఎన్నుకున్నారు. అటోనగరు లో 14 ఏళ్లుగా అందరి సమప్యలు పరిష్కరిస్తు న్నానన్నారు. కొందరు నాపై కక్ష పెంచుకునికి గతంలో ఎన్నో విదాలుగా ఇబ్బంది పెట్టారన్నారు. ప్రానరక్షణ కోసం నా కార్యాయము వద్ద సిసి కెమెరాలు ఏర్నాట్లు చేసకున్నామన్నారు. నన్ను ఎలాగైన ఇబ్బందిపెట్టాలని బాడీ బిల్డరు కరిముల్లా రాత్రిసమయంలో ఎవరు లేరని చూసి నా కార్యాలయంముందు క్షుద్రపూజలకు వాడే వస్తువులు చల్లిందని సిసకెమెరాల్లో రికాడ్డఉ అయంది న్నారు. ఉదయం కార్యాలయంల వద్దకు వచ్చిన చూడగా అక్కడ కొన్ని వస్తువులు కనిపించడముతో బయపడి పోలీసులకు సయాచారము ఇచ్చానని మీడియా ముందు చెప్పారు. ఇలాంటి క్షుద్ర పూజల ప్రయత్నము చేసి బాడీ బిల్డరు కరిముల్లా తొపు అతని వెనుక ఎవరూఐనా ఉన్నారో పోలీసుల దర్యాప్తు చేసి నాకప్రాణానికి రక్షణ కల్పించాలని కోరారు.న

మద్దికెరలో నేడు సర్వసభ్య సమావేశం



మద్దికెర, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం తెలిపారు. గ్రామ పంచాయతీ అధికారులు ప్రగతి నివేదికలను రెండు జతలు తీసుకుని రావాలన్నారు. తప్పనిసరిగా ప్రతి శాఖ నుంచి అధికారి హాజరై ప్రజాప్రతినిధులకు సమాధానం చెప్పాలన్నారు. హాజరుకాని శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

షోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి



క్రిష్ణగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : బాలింతలు, చిన్నారులు, మహిళలు షోషకాలతో కూడిన ఆహారాన్ని తీసు కోవాలి అని ఐ.సి. డి.యస్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. శుక్రవారం రోజు జి.మల్లాపురం గ్రామంలో పోష కాల పక్వాడ కార్యక్రమం జరిగింది.పోషకాలతో సమతుల్యమైన ఆహారాన్ని తీసుకుంటే పి ల్లలకు ఎదుగుదల ఉంటుందన్నారు.బాలంతలు మంచి ఆహారంను తీసుకుంటే పిల్లలు పి ల్లల ఎదుగుదల ఉంటుందన్నారు.గర్బిణీలు షోషక విలువలున్న ఆహారంను తీసుకోవాలి. అంగన్‌వాడి కార్యకర్తలు సావిత్రి తదితరులు పాల్గోన్నారు.

ఎన్‌నినో ప్రభావంపై రైతులకు తెలియజేయండి



దేవనకొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; ఎల్‌నినో ప్రభావం గురించి రైతులకు తెలియజేసి అప్రమత్తం చేయాలని పత్తికొండ ఏడీఏ మోహన్‌విజయ్‌కుమార్ వ్యవసాయ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన వ్యవసాయ అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఈ ఏడాది ఫసిఫిక్ మహాసముద్రంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎల్‌నినో ప్రభావం మన రాష్ట్రం, జిల్లాపై కూడా ఉండొచ్చని భారతీయ వాతావరణ పరిశోధనా శాస్త్రవేత్తలు తెలియజేయడం జరిగిందన్నారు. దీని ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు చాలా తక్కువగా లేదా ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలవైపు నీటి ఎద్దడిని తట్టుకుని తక్కువ వ్యవధిలో పక్వానికి వచ్చే పంటలను సాగు చేయాలని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఉషారాణి, ఏఈఓ రంగన్న, వీపిఏ కళావతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి

గడివేముల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; 2026-27 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుకునేందుకు శుక్రవారం నుంచి బడి పిలుస్తోంది ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓలు సుబ్బరామిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడివేముల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యా యులు బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. భాగంగా ఐదు సంవత్సరాలు దాటిన విద్యార్థులను ఒకటో తరగతికి అలాగే బడిబయట ఉన్న విద్యార్థులను ఆయా తరగతులకు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేటట్లు విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులకు ప్రేరణ పొందేవిధంగా చూడాలన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఈనెల 18వ తేదీ నుంచి ర్యాలీ నిర్వహించాలని, 20, 21వ తేదీన నివాస ప్రాంతాల్లో సర్వే నిర్వహించి బడిఈడు పిల్లలను గుర్తించాలని, 23వ తేదీన అడ్మిషన్ కార్డులను పంపిణీ చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ల్లో ఉన్న వసతుల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించాలని ఎంఈఓలు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియం విద్య, అర్హత గల ఉపాధ్యాయుల చేత విద్య, ఉచిత యూనిఫాం,ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత నోటు పుస్తకాలు, నాణ్యమైన భోజనం, స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌సీ ప్యానల్ ద్వారా డిజిటలళ్ విద్య, ఆటపాటలకు విశాలమైన ఆట స్థలాలు వంటి వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటాయన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఆదోనిటౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు తీసుకోవాలని సీడీపీఓ ఢిల్లీశ్వరి సూచించారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని 35వ వార్డు అమరావతి నగర్‌లో 8వ పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణంలో మహిళలతో కలిసి ర్యాలీని నిర్వహించారు. మహిళలు, గర్భిణులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పోషకాహారాల విషయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడారు. గర్భం దాల్చిన రోజు నుంచి పుట్టిన పిల్లలు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చేంతవరకు సుమారు వెయ్యి రోజులపాటు సంపూర్ణ పోషకాహారాలు అందిస్తే వాటి వల్ల పిల్లల భవిష్యత్ ఎదుగుదల ఆధారపడి ఉంటుందన్నారు. ప్రభుత్వం కూడా గర్భిణులు, బాలింతల కొరకు ఆరు రకాల (చిక్కీలు, బెల్లం, రాగిపిండి, కోడిగుడ్లు, పాలు, కర్జూరాలు) పౌష్టికాహారాలు అందిస్తుందన్నారు. అనంతరం పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి హైమావతి, సూపర్‌వైజర్లు రాగిణివసంత, సావిత్రమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

గోనెగండ్ల ఎస్సీ కాలనీలో తాగునీటి ఇక్కట్లు

గోనుగండ్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్సీ కాలనీలో గత వారం రోజులుగా కొళాయిలకు తాగునీరు విడుదల కాకపోవడంతో కాలనీ వాసులు నీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.కాలనీలో నీటికోసం బోరు ఇతరత్ర ప్రత్యమ్నాయ మార్గం లేక పోవడతో చేసేది లేక గాజులదిన్నె ప్రాజెక్టు సమీపంలోని పంట పొలంలో రైతు వేసిన కొళాయి నీటికి ద్విచక్రవాహనలపై వెళ్లి బిందేలతో నీటిని తీసుకువస్తున్నారు.తాగునీటి సమస్యలపై అధికారులకు పలు మార్లు విన్నవించినప్పటికి సమస య పరిష్కారం కాలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్త చేస్తు న్నారు. ఎస్సీకాలనీలో దాదాపు4000 జనబా ఉన్నారు. వారంరోజులుగా దిచక్రవాహనాలపై పంట పొలాలో నీటిని తీసుకురావడం పట్ల మా పంటలకు నీరు తక్కువ అవుతుందని రైతులు కాలనీవాసులకు అడ్డు చెపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దిచక్రవాహనం లేనివారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని జనం తెలుపుతున్నారు.మందు వేసవిలో తాగునీటి సమస్యను అధికారులు తీర్చక పోవడం దారుణం అని కాలనీ వాసులు తెలుపుతున్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కొని కాలనీలో వారం రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

దేవనకొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; మండల పరిధిలోని తెర్నెకల్ గ్రామంలో కర్నూలులోని సుశీల నేత్రాలయం డాక్టర్ సుధాకర్ సహకారంతో మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో ఎక్కువగా కంటికి సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతునానరని తెలిసి సుశీల నేత్రాలయం అధినేత డాక్టర్ పి.సుధాకర్‌తో చర్చించిన వెంటనే వైద్యశిబిరం ఏర్పాటు చేద్దామని మాట ఇవ్వడంతో మాట ప్రకారం తెర్నెకల్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ సర్పంచ్ తెలిపారు. ఉచిత కంటి వైద్యశిబిరంలో దాదాపు 40 మందికి ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ ఉచితంగా సుశీల నేత్రాలయంలో వైద్యం చేయడానికి రెఫర్ చేశారు. అదేరోజు 14 మందిని ఆపరేషన్ నిమిత్తం కర్నూలు సుశీల నేత్రాలయ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సుశీల నేత్రాలయం యాజమాన్యం పీఆర్ఓ రవి, అప్తాలమిస్ట్ అయ్యాస్వామి పాల్గొన్నారు. గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినందుకు మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్కఉమార్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ల్యాబ్‌టెక్నీషియన్ పోస్టును భర్తీ చేయాలని వినతి

దేవనకొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; దేవనకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యాధికారి విజయభాస్కర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే అతి పెద్ద మండలమైన దేవనకొండలో ల్యాబ్ టెక్నీసియన్ లేకపోవడంతో మహిళలు, గర్భిణులు, బాలింతలు, వయోవద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోగాలబారినపడిన వారు రక్త పరీక్షల ద్వారా నిర్ధారించే వ్యాధులు ఆలస్యమవుతున్నాయన్నారు. గతంలో అనేకమార్లు ల్యాబ్ టెక్నీషియన్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమించాలన్నారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మండల నాయకులు వీరాంజనేయులు, సురేంద్ర, మనోజ్, భరత్, రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీలో వార్డులవారిగా ఓటర్ల జాబితా ప్రకటన



కోవెలకుంట్ల, ఏప్రిల్ 17,ప్రభాతవార్త : కోవెలకుంట్ల మండలంలోని 17 గ్రామాలకు సంబందించిన వార్డుల వారిగా ఓటర్ల జాబితా ప్రకటించడము జరిగిందని డిప్యుటి యంపిడిఓ ప్రకావ్‌నాయుడు చెప్పారు. శుక్రవారము అయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయితీలకు గాను 168 వార్డులున్నాయి.ఇందులో ఓటర్లలో పురుషులు 19169మంది కాగ స్త్రీలు 20781 మంది ఇతరులు 9మంది ఉన్నారని చెపాక్కరు. మొత్తం 399596 మందిఓటర్లు కోవెలకుంట్ల మండలంలో ఉన్నారని చెప్పారు. ఈ ఓటర్లు ఈ నెల 15వ తేది నీటికి ఇంత మంది నమోదు అయ్యారని చెప్పారు. ఇంకా వివరాలకుమీ బియల్ఓ కానీ గ్రామ సెక్రటరీలను కూడా సంప్రదించాలని చెప్పారు. **మండలంలోమొత్తం గ్రామాల వారిగా వార్డులు :** అమడాల 10వార్డులు, భీమునిపాడు 10వార్డులు, బిజినవేముల 10వార్డులు, చిన్నకొపెర్ల 8వార్డులు, గుల్లదుర్తి 12వార్డులు ,గుంజలపాడు 8వార్డులు, జోలదొరావి 8వార్డులు, కలుగొట్ల 12వార్డులు, కంపమల్ల 10 వార్డులు, కోవెలలకుంట్ల 20వార్డులు, లింగాల 8వార్డులు, పెద్దకొపెర్ల 8వార్డులు, పొట్టిపాడు 8వార్డులు, రేవనూరు 10 వార్డులు, సౌదరదిన్నె 10 వార్డులు, వల్లంపాడు 8వార్డులు, వెలగటూరు 8 వార్డులు ఉన్నాయని చెప్పారు. ఈవార్డులకు సంబందించిన ఓటర్ల జాబితాను అక్కడ ప్రకటించడము జరిగిందని చెప్పారు.

మంత్రిబిసికి పొల్టి భ్యూరోలో స్థానం బాటసార్లుకు మజ్జిగ పంపినీ

నంద్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టి మరో మార్లు బిసికి పొల్టిభ్యూరోలో స్థానము కల్పించడముతో కోవెలకుంట్లపట్టణంలో యస్టిల యువనాయకుడు గిరీష్‌కుమారు అద్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.గత రెండు రోజుల క్రితము తెలుగు దేశం పార్టి పార్టి సంస్తాగత ఎన్నికలతో పదటు పార్టి కమిటిని పునరుద్దరించింది. ఇందులో రాష్ట్ర రోడ్డు పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్ర ఐబిసికి పొల్టిభ్యూరో స్థానము కల్పించారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల సంబరాలు జరుపుకున్నారు. కోవెలకుంట్లలో అయితే యువనాయకుడు గిరీష్యకుమారు బాటసార్లుకు మజ్జిగ పంపినీ చేశారు. కోవెలకుంట్ల పట్టణంలో వారాంతపు సంత ప్రతి శుక్రవారాలల్లో నిర్వహిస్తున్నారు, ఈ వారంతపు సంతకు బనగానపల్లె నియోజక వర్గంలోని నలుమూలల నుండి జనం కదలి వస్తారు. దీనిని ఉపయోగించుకుని సంత మార్కెట్ వద్దమజ్జిగ పంపినీ చేశారు.జ ఈకార్యక్రమంలో పాండురంగ స్వామి దేవస్థాన దర్మకర్త,చిన్న వెంకటసుబ్బారెడ్డి 9గుండయ్య)లు పాల్గొన్నారు.

గజ్జహళ్లిలో నీటి నమూనాలను సేకరించిన అధికారులు

హొళగుంద, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో తాగునీరు కలుషితమవుతున్నాయని దినపత్రికల్లో వార్తా కథనాలు ప్రచురితమవడంతో జిల్లా యంత్రాంగం స్పందించింది. జిల్లా ఎపిడెమియాలజీ బృందం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.రాధ, పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి శుక్రవారం గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. నీటి నమూనాలను సేకరించారు. జిలాల సర్వైలెన్స్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలోని బృందం గ్రామంలో నీటి సరఫరా వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. కాలుష్య తీవ్రతను అంచనా వేయడానికి నాలుగు ముఖ్యమైన ప్రాంతాల నుంచి నీటి నమూనాలను సేకరించారు. ప్రధాన ఓవర్‌హెడ్ ట్యాంకు, ట్యాంకు సమీపంలోని నివాస గృహం, సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న ట్యాంకు, దేవాలయ సమీపంలోని నివాస గృహం వద్ద నీటి నమూనాలను సేకరించారు. స్థానిక పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేయరాదని, శుద్ధి చేసిన నీటినే సరఫరా చేయలని ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడెమియాలజిస్ట్ చలపతి, ఆరోగ్య సిబ్బంది మోక్షేశ్వర్, డాక్టర్ డి.రాధ, మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీల సాంకేతిక సాధికారతకు కొత్త దిశ...

- హర్షం వ్యక్తం చేసిన టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్

హొళగుంద, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైనార్టీల సమగ్ర అభివృద్ధి, ఉర్దూ భాష పరిరక్షణ మరియు ప్రోత్సాహానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల సమగ్ర అభివృద్ధి, ఉర్దూభాష పరిరక్షణ మరియు ప్రోత్సాహానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 36 ఉర్దూ అకాడమీ కేంద్రాలకు సుమారు 300 నూతనకంప్యూటర్లను కేటాయించడం ద్వారా మైనార్టీ యువతకు ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం అందించేందుకు దోహద పడిందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు.మైనార్టీలవర్గాల విద్య, ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ సమాజంలో సమానత్వం మరియు అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మాళ మల్లేశ్వరస్వామి ఆలయంలో అమావాస్య పూజలు

హొళగుంద, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; రాష్ట్రంలోనే ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా దేవరగట్టులో అమావాస్య సందర్భంగా శుక్రవారం మాళ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు బిల్వార్చన, బండారు అర్చనలు తదితర విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

నాలుగు గ్రామాలకు అనుసంధానం ఈ రోడ్డు..

మంత్రాలయం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నాలుగు గ్రామాలకు అనుసంధానంగా ఉందని బసాపురం గ్రామస్తులు తుంబళం నరసింహులు, తిక్కయ్య, చిన్నారెడ్డి, రాజు, సామేలయ్యలు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాంపురం, 52-బసాపురం, చిన్నభూంపల్లి, పెద్దభూంపల్లి, కోసిగి గ్రామాలకు ప్రతినిత్యం ఈ రోడ్డు నుండే రాకపోకలు సాగించేవారన్నారు. ప్రజల రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారుల ఆధ్వర్యంలో ఈ రోడ్డు వేశారన్నారు. అయితే కొంతమంది గ్రామానికి చెందిన ఓ నాయకుడి ఇంటికి రోడ్డు వేసుకున్నాడని అనడం సమంజసం కాదన్నారు. ఈ రోడ్డుకు నాయకుడి ఇంటికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఓ నాయకుడిపై నిందలు వేయడం తగదన్నారు. మరోమారు ఇలాంటి నిందలు వేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సౌలురాజు, మల్లేశప్ప, షడక్, ప్రసాద్ పాల్గొన్నారు.

చికిత్సల నుంచి కోలుకోలేక యువతి మృతి

- ఘోర రోడ్డు ప్రమాదంలో మరొకరు మృతి - 9కి చేరిన మృతుల సంఖ్య

మంత్రాలయం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామ సమీపాన సిమెంట్ ట్యాంకర్, బొలెరో ఢీకొని జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గురువారం తెల్లవారుజామున 8 మంది మృతిచెందారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి 13 మందిని తరలించిన విషయం పాఠకులకు విధితమే. శుక్రవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తేజస్విని(16) మృతిచెందినట్లు మంత్రాలయం పోలీసులు తెలిపారు. ఆమె మృతితో మృతుల సంఖ్య 9కి చేరింది.

ఫలించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కృషి

మంత్రాలయం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త; మంత్రాలయం, పెద్దకడబూరు మండలాల్లోని రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎల్ఎల్‌సీ (ఎంఐ ట్యాంకు) ద్వారా నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరుతూ పెద్దాయన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, పత్తికొండ అసెంబ్లీ పరిశీలకులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైఎస్సార్సీపీ నేతలు వై.ప్రదీప్‌రెడ్డి, వై.ధరణిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌చార్జి సి.వి.విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఎల్ఎల్‌సీ కార్యాలయం చేరుకుని వినతి పత్రం అందజేసిన విషయం విధితమే. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాలు, రైతుల విజ్ఞప్తి మేరకు స్పందించిన ఎల్ఎల్‌సీ అధికారులు నీటిని విడుదల చేశారు. శుక్రవారం ఉదయం వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌చార్జి సి.వి.విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నీటిని సకాలంలో విడుదల చేయడంలో అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఐ ట్యాంకు పూర్తి స్థాయిలో నిండేంతవరకు అధికారులు సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయిలో కోసిగి విద్యార్థినీ సోనీ..

కోసిగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఇటీవల వెలువడిన ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో కోసిగి మండలం జంపాపురం గ్రామానికి చెందిన సోనీ అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో నిలిచి కోసిగి పేరును నిలిబెట్టింది.. కోసిగి మండలంలోని జంపాపురం గ్రామానికి చెందిన నిరుపేద సంగటి రవికుమార్ కుమార్తె సోనీ అన్నమయ్య జిల్లా ఏపిఆర్‌జెసి వాయల్పాడులో ఇంటర్మీడియెట్‌ను చదువుతూ 1000 మార్కులకు గానూ 985 మార్కులు సాధించి తన తల్లిదండ్రుల పేరును, తన ఊరు పేరును రాష్ట్రస్థాయికి తీసుకెళ్లింది..అయితే తాను తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గురువుల ఆశీర్వాదంతో ముఖ్యంగా దేవుడి దయ వల్ల ఈ స్థానం సంపాదించానని, డాక్టర్ అయి పేదలకు వైద్యసేవలు అందించడమే తన లక్ష్యమని సోని తెలుపుతోంది..

అప్రమత్తతే వాహనదారులకు సురక్షితం..

కోసిగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : వాహనాలను తగు జాగ్రత్తగా నడపి ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానం చేర్చేందుకు అప్రమత్తతే సురక్షితమని కోసిగి ఎస్ఐ రమేష్‌రెడ్డి అన్నారు..శుక్రవారం కోసిగిలో అధిక ప్రయాణికులను తీసుకెళ్తున్న పలు వాహనాలను తనిఖీ చేసి వాటికి జరిమాన విధించారు. ప్రయాణికులకు ప్రాణాలకు ముప్పు కలిగించేలా వాహనాల మధ్యలో చెక్క పలకలను అమర్చి కింద, పైన భాగంలో ప్రయాణికులను ఎక్కించుకుని వాహనాలను నడపుతుండడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.. అలాగే అధిక కాంతి వెలువడే ఎల్ఈడి లైట్లు అమర్చిన వాహనాలను కూడా గుర్తించి వాటిని తొలగించారు. ప్రయాణికులను భద్రంగా తీసుకెళ్లే విషయంలో వాహనదారులు అంటే డ్రైవర్లు అప్రమత్తత పాటించి రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా తెలుసుకుని మసలుకోవాలని ఎస్ఐ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి నియమ,నిబంధనలను ఉల్లంఘించరాదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

కొత్తపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని గోకవరం, ఎం లింగాపురం గ్రామాల్లో బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఐదవ తరగతి పూర్తి అయిన విద్యార్థుల ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న వసతులు, నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నభోజనం వంటి ప్రయోజనాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో వీఆర్వోకు స్వల్పగాయాలు

రుద్రవరం, ఏప్రిల్ 17,ప్రభాతవార్త: మండలంలోని నర్సాపురం గ్రామం వద్ద మోటార్‌సైకిల్ ఢీకొట్టిన సంఘటనలో వీఆర్వోకు స్వల్పగాయాలు అయినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. వారు తెలిపిన వివరాల రుద్రవరం వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న సంజీవరెడ్డి, మోటార్ సైకిల్‌పై శుక్రవారం విధులకు వస్తుండగా నర్సాపురం, ఆళ్లగడ్డ మధ్యలో పెట్రోల్ బంకు సమీపంలోకి చేరుకోగానే అదేసమయంలో మరోవ్యక్తి మోటార్ సైకిల్‌పై అటుగా వెళ్తు వీఆర్వో మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడం జరిగిందన్నారు. ఈఘటనలో గాయపడిన వీఆర్వోను చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించగా గాయాల తీవ్రతను బట్టి మెరుగైవైద్యం కోసం ప్రొద్దుటూరు తరలించినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.

04 page 18_04 page 18.qxd 17-04-2026 PM 10:21 Page 1

మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు

: ఆత్మకూరు డీఎస్పి ఆర్. రామాంజి నాయక్

ఆత్మకూరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త :
మహిళల పై జరుగుతున్న దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చట్టాలపై అవగాహన పెంచుకున్నప్పుడే రక్షణ సాధ్యమని ఆత్మకూరు డీఎస్పీ ఆర్. రామాంజి నాయక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలతో , శుక్రవారం పట్టణంలోని ఎం.ఎం. ఫంక్షన్ హాల్ నందు మహిళా సాధికారత, మహిళలపై నేరాలు, బాల్య వివాహాలు, మరియు సైబర్ క్రైమ్ అంశాలపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి, ఎస్సై వెంకట నారాయణ రెడ్డి అధ్యక్షతనంలో జరిగిన మహిళా అవగాహన సమావేశానికి ఆత్మకూరు డిఎస్పి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని భరోసా ఇచ్చారు.ప్రధానంగా ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు.మహిళా భద్రత ఆపద సమయంలో డయల్ 100, 112 నంబర్లను ఎలా సంప్రదించాలో వివరించారు.చట్టాల ప్రాముఖ్యత పోక్సో చట్టం మరియు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సైబర్ క్రైమ్ సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మహిళా పి.ఎస్ ఇన్స్పెక్టర్ జయరాం , సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. మున్సిపల్ కమిషనర్ ఓబులేశ్, ఐ.సి.డి.ఎస్ సీడీపీఓ కోటేశ్వరమ్మ మహిళల చట్టాల ద్వారా మహిళా సాధికారత యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. టిడిపి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి, ఆత్మకూరు టిడిపి పార్టీ పట్టణ ఉపాధ్యక్షురాలు కలబండి శిరీష, పట్టణ మహిళా అధ్యక్షురాలు సరోజ తోపాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సదస్సులో సిబ్బందితో పాటు సుమారు 300 మంది కస్తూర్బా స్కూల్ విద్యార్థినిలు, యస్.వి. డిగ్రీ కాలేజీ మరియు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు. వీరితో పాటు మహిళా పోలీసులు, మహిళా సంఘాల కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

ఎస్‌బిఐ ఎనీ టైమ్.. మూత..!

- గత మూడు వారాలుగా పనిచేయని ఎస్‌బిఐ ఏటిఎం..
- బ్యాంకులో డబ్బు లేదంటున్న బ్యాంకు అధికారులు..

కోసిగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త
బ్యాంకులలో జరుగుతున్న లావాదేవీలకు సంబంధించి నగదును సులభంగా డ్రా చేసుకునే నిమిత్తం ఏర్పాటు చేసిన ఏటిఎం మూతపడటంతో బ్యాంకు లబ్దిదారులు బెంబేలెత్తుతున్నారు.. గత మూడు వారాలుగా కోసిగిలోని ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఏటిఎం ఎనీ టైమ్ మూతగా మారిందని ప్రజలు గుసగుసలాడుతున్నారు..కోసిగిలో ఉండే స్టేట్‌బ్యాంకు పైఅంతస్థులో ఉండడంతో కింద భాగంలోనే ఏటిఎంను ఏర్పాటు చేసారు..అంతా బాగానే ఉంది కాని గత మూడు వారాలుగా ఈ ఏటిఎం మూత పడింది..దీంతో డబ్బు అవసరం ఉన్న వారు నగదును డ్రా చేసుకునేందుకు వీలు లేకుండా పోయిందని సంజీపోగు అయ్యప్పతో పాటు పలువురు వినియోగదారులు వాపోయారు.. తమకు డబ్బు అవసరం ఉందని బ్యాంకులో సిబ్బందిని అడిగితే మాకే నగదు అవసరంఉందని కానీ బ్యాంకులో డబ్బు లేదని, పై కార్యాలయం నుండి వస్తేనే ఏమైనా చేయగలమని చెప్పుతున్నట్లు అయ్యప్ప తెలుపారు.బ్యాంకు ఆవరణంలో ఏటిఎంను పెట్టినా లాభం లేకపోయిందని, ఇప్పటికైన బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి ఎటిఎంలో వెంటనేనగదును ఉంచి వినియోగదారులను ఆదుకోవాలని కోరారు. నగదు అవసరం ఉన్న వారికి ఏటిఎం మూత పడడంతో పలు ఇబ్బందులకుగురవుతున్నారని కావున ఏటి ఎంను తెరవాలని వారు డిమాండ్ చేసారు..

రూట్స్ జూనియర్ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే..
నిబద్ధత నిజాయితీ ఫలితాలతో

ఆదోని క్రైమ్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :
ఆదోని విద్యారంగంలో కొత్త వెలుగులు నింపుతూ, స్థాపించిన తొలి సంవత్సరంలోనే అద్భుత ఫలితాలతో ముందుకు దూసుకెళ్తున్న "రూట్స్ జూనియర్ కళాశాల మరోసారి తన ప్రతిభను చాటుకుంది. నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణ అనే మూడు స్తంభాలపై నిలిచిన ఈ విద్యాసంస్థ విద్యార్థుల విజయాలతో ఆదోని పట్టణంలో ప్రభంజనం సృష్టిస్తోంది. ఇటీవల విడుదలైన మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. అదే సమయంలో ఎంపీసీ విభాగంలో 98 శాతం ఫలితాలు నమోదు చేసి పట్టణ స్థాయిలో రికార్డు సృష్టించింది. విద్యార్థుల ప్రతిభ, అధ్యాపకుల కృషి కలిసినపుడే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కేశవ నారాయణరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు విలువల ఆధారిత విద్య అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, వారి బలహీనతలను గుర్తించి మార్గదర్శనం చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా "రూట్స్ జూనియర్ కళాశాల ముందుకు సాగుతుందని, విద్యార్థులు కూడా ఇదే ఉత్సాహంతో మరింత శ్రమించి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఆదోని పట్టణంలో తొలి సంవత్సరంలోనే విశేష గుర్తింపు పొందిన ఈ కళాశాల, విద్యా ప్రమాణాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లే దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తోంది అని కేశవ నారాయణరెడ్డి

స్త్రీ సాధికారతకు నాంది.. మహిళ రిజర్వేషన్

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :
మహిళ సాధికారతకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో కట్టుబడి ఉందని మాజీ కేడీసీసీ చైర్మన్ ఎస్.వి. విజయ మనోహరి తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించే దిశగా వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆనాడు అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేసి మహిళల రాజకీయ ప్రాతినిధ్యాన్ని గణనీయంగా పెంచిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. ఈ నిర్ణయం మహిళలకు గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు నాయకత్వ అవకాశాలను విస్తరించిందని వివరించారు. అలాగే రాష్ట్ర కేబినెట్‌లో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ డిప్యూటీ సీఎం పదవి సహా నలుగురు మహిళలకు మంత్రివర్గంలో చోటు కల్పించడం ద్వారా మహిళల పాత్రను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మహిళ రిజర్వేషన్ బిల్లుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధి, సాధికారత కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ఎస్.వి. విజయ మనోహరి తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ మాజీ కార్పొరేటర్ లు రేణుక, సత్యనారాయణమ్మ, మునెమ్మ, అర్షియా ఫారహీన్, భారతి, మంగమ్మ, హేమలత, కమలా, కాంతమ్మ, లలితమ్మ, శైకున్, స్వర్ణలత, విజయ లక్ష్మి, రామిజా బీ పాల్గొన్నారు.

బనగానపల్లె నియోజకవర్గానికి వైఎస్సార్సీపీ జిల్లా పదవుల్లో ప్రాధాన్యం

బనగానపల్లె, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:
నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ పదవుల్లో బనగానపల్లె నియోజకవర్గానికి ప్రాధాన్యం దక్కింది. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ధనికొండ నాగేశ్వర్ రెడ్డిని జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించగా, బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన కొట్టాల వెంకటేశ్వర్లును యువజన విభాగం కార్యదర్శిగా నియమించారు. అలాగే అవుకు పట్టణానికి చెందిన కునుకుంట్ల హరి, బనగానపల్లె మండలం చెరువుపల్లె గ్రామానికి చెందిన గోరుగంటి అదానీ బాషాలను జిల్లా వైఎస్సార్సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని, అలాగే జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీవీ నాగార్జున రెడ్డి, అంబటి రవిరెడ్డి, చిక్కెపల్లి ప్రసాద్ రెడ్డి, సింగారెడ్డి రాంభూపాల్ రెడ్డి, చెరువుపల్లె పుల్లయ్య, అక్బర్ బాషా, రామసుబ్బయ్య గౌడ్, దశరథ రెడ్డి తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటివనరుల సమర్ధవినియోగంపై.. దిశనిర్దేశం

: జిల్లాలో నీటి సంక్షేభనివారణకు ప్రత్యేక చర్యలు

నంద్యాల, ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి
జిల్లాలో 100 రోజుల జలదార కార్యక్రమాన్ని పద్బందీగా అమలు చేసి భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు సమిష్టిగాఇ అంకిత బావముతో కృషి చేయాలని కలెక్టరు రాజకుమారి పిలుపు నిచ్చారు. శుక్రవారము కలెక్టరు కార్యాలయంలో జలదార కార్యక్రమానిక సంబందించి వర్క్‌షాపు లో కలెక్టరు పాల్గొని టెక్నికల్,అసిస్టెంట్లు మరియు సంబందిత శాఖల అదికారులకు విస్తృత అవగామన కల్పించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపు నీటి వనరుల సమర్ధ వినియోగము గ్రామీన ప్రాంతాల్లో నీటి సమస్యల నివారణ లోగ్యలుగా తీసుకుని 100రోజుల జలదార కార్యక్రమాన్నిఇ సమర్దవంతముగా అమలు చేయాలని సూచించారు. ప్రతి అదికారి తమ పరిదిలో ప్రణాళికా బద్దంగా పని చేసి స్పస్మమైన పలితాలు సాదించాలని అదేశించారు. జిల్లాలోని 30 మండలాల్లో 11మండలాలు నీటి నిల్వ విషయములో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారాము వర్షాల అనంతరము భూఐగర్భ జలాల మట్టం 3కిమీటర్ల లోపల ఉండాలని లక్ష్యంగా పెట్టుకునిన్నప్పటికి కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి అ మేరకు లేక పోవడము అందోళన కలిగించే విషయమని తెలిపారు. కృష్ణానది జిల్లాలోని ప్రవేశించిన తర్వాత శ్రీశైలం రైటన 2బాంచీ కెనాల్ తెలుగు గంగ కెనాలన కేసి కెనాల్‌లుగా విభజించి సుమారు 7లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్నున్నట్లు వివరించారు. అయితే డోన్ మండలంలోరని కొచ్చెరువు ప్రాంతములో భూగర్భ జలాలు సుమారు 44కిమీటర్ల లోతులో ఉన్నాయని జిల్లాలోని 165 గ్రామాఓల్ల నీటి మట్టం 20 మీటర్ల కంటే ఎక్కువగా లోతులోకి పడిపోయిందని చెపాక్నరు. డోన్ ప్యాపిలి మండలాల్లో నీటి ఎద్దడి అదికముగా ఉందని తెలిపారు. ప్రతి మండలానికి సంబందించి న భూఐగర్భ జలాల గనాంకాలను సిద్దం చేయాలిన గ్రామ మరియు మండలాల వారిగ నీటి మట్టం వివరానలు సేకరించాలని కలెక్టరు అదేశించారు. చెరువులు కుంటలు తదితర నీటి వనరులపై పూర్తి వివరాలతో నివేదిక తమారు చేయాలని సూచించారు. జిల్లాఓ ఉన్న 330 మైనరు ఇరిగేషన్ చెరువులు వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని చెప్పారు. నీటి వనరులు నిండే విదానాలపై అవగామణ కల్పిస్తూ వర్షపాతం మేజరు కెనాల్స్ ద్వారా నీటి మళ్లింపు సహజ ప్రవాహాల ద్వారా నీటి చేరిక వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరు అదేశించారు. జిల్లాలోని చెరువులు నిండం కొన్ని కెనాల్స్ ద్వారా మరికొన్ని సహజ ప్రవాహాల ద్వారా మిగిలినవి పూర్తిగా వర్షాలపై అదారపడుతున్నాయని పేర్కొన్నారు. కాస్కేడ్ సిస్టిమ్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక చెరువు నిండిన తరువాత ఇతర అదరనపు నీరు వరుసగా ఇతర చెరువులకు చేరే విదానాన్నిఇ సమర్దవంతముగా వినియోగించుకోవాలని కలెక్టరు సూచించారు. జిల్లాలో 27 కాస్కేడ్లలో మొత్తం 86 ట్యాంకులు ఉన్నాయని చెప్పారు. భూగర్భ జలాల పెంపు కోసం ఫామ్ పాండ్ చెక్ డ్యామ్‌రాక్‌ఫిల్ డ్యామ్స్ కాంటూరు ట్రెచెస్ వంటి నిర్మాణాలను గుర్తించి వాటి స్థితిగతులను అంచనా వేసిపునరుద్దరణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతిగ్రామంలో భూగర్గ జలాల మట్టం మండల సగటు ప్రస్తుత నీటి వనరుల నిర్మాణాలపై స్పష్టమైన అవగామణ కలిగి ఉండాలని సూచించారు.

మహిళలు.. ఆత్మస్థైర్యం కోల్పోరాదు

– జిల్లా మహిళా పోలీస్ డిఎస్పీ ఎం.ఉపేంద్రబాబు

కోడుమూరు,ఏప్రిల్ 17, ప్రభాతవార్త :
సమస్యలు ఎలాంటివైనా మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోరాదని జిల్లా మహిళా పోలీస్ డిఎస్పీ ఎం.ఉపేంద్రబాబు ఉద్బోదించారు. శుక్రవారం స్థానిక శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో మహిళా నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు పట్టణంలోని మహిళలు భారీగా తరలొచ్చారు. అనంతరం జరిగిన సదస్సుకు అధ్యక్షతగా కోడుమూరు ఎస్.ఐ డి.వై.స్వామి వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిఎస్పీ పాలక ప్రభుత్వాలు మహిళలకు కల్పించే చట్టాల గురించి క్షణంగా వివరించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, ఏ క్షణానైనా మహిళా ఇబ్బందులపై ప్రభుత్వం యాప్‌లతో పాటు పోలీసులు సూచించే ఫోన్ నెంబర్ల ద్వారా సమాచారం ఇచ్చిన వెంటనే పోలీసులు రక్షణ కల్పిస్తారని గుర్తు చేశారు. కోడుమూరు సి.ఐ తబ్రేజ్ మాట్లాడుతూ ఎక్కడైనా మహిళలపై జరిగే ఘోరాలు,నేరాలపై సమారం ఇవ్వండి అలాంటి వారి పేర్లను గోప్యం ఉంచుతామన్నారు. మహిళలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరిది భాద్యత అని తెలుసుకున్నప్పుడే మహిళలను రక్షించినవారం అవుతామన్నారు. ప్రస్తుతం పాలక ప్రభుత్వాలు మహిళల సంక్షేమానికి అనేక సంస్కరణలు వచ్చాయన్నారు. అందుకే మహిళలకు ప్రభుత్వం కల్పించే చట్టాల గురించి వివరిస్తూ చైతన్యం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు సేవలు చేయడానికే పోలీస్ శాఖ ఉందని,మీ కోసం ఏక్షణానైనా మేముందు కోస్తామన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, వీటిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతే గాక నేటి యువత పేకాటులు,క్రికెట్ బెట్టింగులతో పెద్ద ఎత్తున నష్టపోవడమే గాక వారి భవష్యత్ జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారన్నారు. వీటిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల క్రికెట్ బెట్టింగులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అంతే గాక ప్రభుత్వం ఆన్‌లైన యాప్‌లను పూర్తిగా నిషేదం విధించిందన్నారు. సులభంగా డబ్బును సంపాదించుకోవాలనే అలవాట్లకు దూరంగా ఉండాలని యువతకు మార్గదర్శకాలను వివరించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ఎద్దుల మహేశ్వరరెడ్డి పోలీసు అధికారులకు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎంపిడివో ఎ.సి రాముడు,శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, గూడూరు, సి.బెళగల్ ఎస్సైలు రాజాకుళ్లాయప్ప,వేణుగోపాల్ ,ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, దామోధర్, రామక్రిష్ణ,వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డులు క్రమశిక్షణతో పని చేయాలి

: హోంగార్డ్స్ కమాండెంట్ దిశానిర్దేశం

కర్నూలు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :
పోలీసు వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాఖ ప్రతిష్టను పెంచేలా పని చేయాలని సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం లోని పరేడ్ మైదానంలో శుక్రవారం జిల్లా స్థాయి హోంగార్డులకు ప్రత్యేక పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ హోంగార్డుల నుండి గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది పనితీరును పరిశీలించారు. త్వరలో తమిళనాడులో జరగనున్న సాధారణ ఎన్నికల విధులకు వెళ్లే హోంగార్డులకు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేస్తూ, విధులు నిర్వహణలో ఓర్పు, నిష్పక్షపాత ధోరణి అత్యవసరమని సూచించారు. ఓటర్లతో మర్యాదగా ప్రవర్తిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి జిల్లా పోలీసు యంత్రాంగానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సవాళ్లతో కూడుకున్న పోలీసు విధుల్లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలమని స్పష్టం చేశారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రయాణాల సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా, వ్యక్తిగత బీమా పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అనంతరం నిర్వహించిన "దర్బార్‌లో హోంగార్డులు తమ సమస్యలను కమాండెంట్ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, ఆర్ఐ పోతల రాజు, ఆర్ఎస్సైలు, హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి భద్రతకు జలధార-జలహారతి కార్యక్రమం వేగవంతం

: కర్నూలు జిల్లాలో 479 గ్రామాల్లో 3435 పనుల గుర్తింపు

కర్నూలు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :
నీటి భద్రతను బలోపేతం చేయడంతో పాటు భూగర్భ జలాల పెంపును లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార–జలహారతి" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం అమలు పై ఇరిగేషన్ ఎస్ఈ, డ్వామా పిడితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 479 గ్రామ పంచాయతీలలో ఇప్పటివరకు 3435 పనులను గుర్తించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న పాత చెరువులు, కుంటలు, వాటికి అనుసంధానమైన కాలువలు, వంకలు తదితర జల వనరుల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనుల ద్వారా నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించడం చేపడుతున్నట్లు వెల్లడించారు. వర్షపు నీటిని చెరువుల్లో నిల్వచేసి భూగర్భ జలాలను పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. గుర్తించిన పనుల్లో 380 ఎం.ఐ. ట్యాంకులకు సంబంధించినవి కాగా, మిగిలినవి నీటి సంరక్షణ పనులుగా ఉన్నట్లు తెలిపారు. గ్రామసభలు నిర్వహించి గ్రామ పెద్దలు, స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనులను గుర్తించి అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. వర్షాలు, వరదల సమయంలో నీటి ప్రవాహ దిశలు, నీరు ఎక్కువగా చేరే ప్రాంతాలపై గ్రామస్థుల అనుభవాన్ని వినియోగించుకుని ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సంవత్సరం వర్షాకాలానికి ముందే అన్ని పనులు పూర్తి చేసి చెరువులు, కుంటలు నీటితో నిండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల అమలులో వీబీ రామ్ జీ పథకాన్ని అనుసంధానం చేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో భూగర్భ జలాల స్థాయి సగటుగా 6.6 మీటర్ల లోతులో ఉండగా, దానిని 3.00 మీటర్ల వరకు పెంచే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ బాల చంద్రా రెడ్డి, డ్వామా పిడి నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

అమావాస్య ప్రత్యేక పూజలు

– భక్తుల రద్దీ

కౌతాళం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:
కౌతాళం మండలంలోని ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిట లాడాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించి స్వామివారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఎండ అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవస్థానం పరిసరాలలో చలువ పందిరులు, టెంట్లు ఏర్పాటు చేశారు. తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం డిప్యూటీ కమిషనర్ కె. వాణి మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు.

భారత ప్రజలను మోస్తం చేస్తున్న ప్రధాని మోడి

; మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త
ప్రధాని నరేంద్ర మోడీ మహిళా బిల్లు ప్రవేశపెట్టడం ఎన్నికల జిమ్మిక్కు అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుమలత మాట్లాడుతూ భారత దేశంలోని 5 రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయని, 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో ఓటును పోగేసుకునేందుకు మోడీ ఆడుతున్న మైండ్ గేమ్ అని, ఏప్రిల్ 23వ తేదీన ఒకవైపు పశ్చిమబెంగాల్ మరో వైపు తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓట్లను రాబట్టేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును బూచిగా బిజెపి చూపుతున్నారని ఆరోపించారు. ప్రధాని మోడీ భారత ప్రజలను మోసం చేస్తున్నారని, డిలిమిటేషన్ పేరుతో మహిళా చట్టాన్ని సాగదీసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. నారీ శక్తి వందన్ అది నియమ్ పేరుతో దేశ సమగ్రతపై అతి పెద్ద దాడిగా ఎన్డిఏ కుట్రలు పన్నుతుందని సుమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్తర్ బి, తహేరబి, ముంతాజ్, జాఫర్ బి, కర్రెమ్మ, నారాయణ, నాగన్న, కృష్ణ, పీటర్ పాల్గొన్నారు.

అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పత్తికొండ,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:
పత్తికొండ అగ్నిమాపక కేంద్రానికి వచ్చిన నూతన అగ్నిమాపక వాహనాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ప్రారంభించారు. శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలు పురస్కారించుకొని ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు,. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలో ఎక్కడైన ప్రమాదాలు సంభవించినపుడు కేంద్రాన్ని సమాచారం అందజేయాలని వేసవి కాలం కావడంతో అందరు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్‌రెడ్డి, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ అవినాష్, జయసింహా, స్థానిక ఫైర్ ఆఫీసర్ దినకర్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మోహన్‌రాజ్,షబ్బీర్, రంగస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నుండి టీడీపిలోకి చేరిక

– స్థానిక సంస్థల ఎన్నిలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పిలుపు

బేతంచెర్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:
మండల పరిదిలోని ఎంబాయి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఎంబాయికి చెందిన రామకృష్ణ, రమేష్ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టణంలోని టీడీపీ కార్యాలయానికి తరలివచ్చారు. వీరికి టీడీపీ పార్టీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతిగ్రామంలో పట్టణంలో నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అయా కార్యక్రమాల్లో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, భీమేశ్వర్‌రెడ్డి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.